www.samajikatelanganadaily.in
APTEL/2011/39851

# సామాజిక తెలంగాణ



Circulated to Hyderabad, Ranga Reddy, Karimnagar, Nalgonda, Adilabad, < Mahbub Nagar, Khammam, Medak, Nizamabad
జాతీయ తెలుగు దినపత్రిక
Published from Hyderabad | సంపుటి: 14 | సంచిక: 299 | ఆదివారం 15-06-2025 | ఎడిటర్: పి.వెంకటరమణ | పేజీలు: 12 | వెల రూ. 5/-



## అట్టహాసంగా గద్దర్ అవార్డుల వేడుక

తరలివచ్చిన తెలుగు తారా లోకం

### హైటెక్స్‌లో సినీ సందడి

- ఉత్తమ హీరో అవార్డును పుష్పకు గాను హీరో అల్లు అర్జున్‌కు
- అల్లు అర్జున్ బాలకృష్ణలకు
- రేవంత్ అవార్డులు అందచేత

హైదరాబాద్

తెలంగాణ గద్దర్ అవార్డుల ప్రదానోత్సవం హైటెక్స్‌లో ఘనంగా మొదలైంది. దాదాపు దశాబ్దం తరవాత మళ్లీ సినిమా పండగ జరగడంతో సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తం అయ్యాయి. సీఎం రేవంత్‌రెడ్డితోపాటు- పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎఫ్‌డీసీ ఛైర్మన్, నిర్మాత దిల్‌రాజు, ఎఫ్‌డీసీ ఎండీ హరీశ్ జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకను ప్రారంభించారు. సినీ ప్రముఖులు బాలకృష్ణ, అల్లు అర్జున్, విజయ్ దేవరకొండ, నాగ్ అశ్విన్, సుకుమార్, మణితర్నం, సుహాసిని తదితరులు సందడి చేశారు. పలువురు విజేతలకు భట్టి విక్రమార్క, కోమటిరెడ్డి అవార్డులు అందజేశారు. ఉత్తమ హీరో అవార్డును పుష్పకు గాను హీరో అల్లు అర్జున్‌కు సిఎం -మిగతా 2 లో



## మావోయిస్టులకు ఎదురుదెబ్బ..

- మధ్యప్రదేశ్ ఎన్‌కౌంటర్‌లో నలుగురు హతం..!

న్యూఢిల్లీ,

మధ్యప్రదేశ్‌లోని బాలాఘాట్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో శనివారం ఎన్‌కౌంటర్ జరిగింది. ఇందులో నలుగురు మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయారు. ఇందులో ముగ్గురు మహిళా మావోలు ఉన్నారు. నక్సల్ ప్రభావిత బిత్లి పోలీస్ అవుట్‌పోస్ట్ ప్రాంతంలోని పచామా దాదర్ దట్టమైన అడవిలో శనివారం ఎన్‌కౌంటర్ చోటు చేసుకున్నది. -మిగతా 2 లో

## జగన్‌తో ములాఖత్ అయి కృష్ణా జలాల దోపిడీ

### పదేళ్లలో దోచిపెట్టిన ఘనులు బీఆర్ఎస్ పాలకులు



- కృష్ణాజలాల వాటాను కేవలం 299 టిఎంసిలకే పరిమితం
- బనకచర్లపై మేము అప్రమత్తంగానే ఉన్నాం
- హరీష్ వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రి ఉత్తమ్

హైదరాబాద్,

నదీ జలాల హక్కులపై తెలంగాణకు నష్టం చేసింది ఆర్ఎస్ పార్టీనే అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. కృష్ణానది వాటాను కేవలం 299 టిఎంసిలకే పరిమితం చేశారని.. బిఆర్ఎస్ హయాంలోనే ముచ్చుమర్రి, మాల్యాల నుంచి నీటిని తరలించారని అన్నారు. రాయలసీమ ఎత్తిపోతలపై అపెక్స్ కౌన్సిల్‌ను మీరెందుకు -మిగతా 2 లో




## బీసీల్లో భరోసా కల్పించే నాయకత్వం కావాలి

- యువత పుస్తకాలు చదివి
- గత చరిత్ర తెలుసుకోవాలి
- పుస్తకావిష్కరణ సభలో వక్తలు

సుల్తాన్‌బజార్

తెలంగాణ సమాజానికి 'ఓబీసీల పోరుబాట' పుస్తకం స్ఫూర్తిదాయకమని, బీసీల్లో భరోసా కల్పించే నాయకత్వం కావాలని పుస్తకావిష్కరణ సభలో వక్తలు అన్నారు. మధ్యప్రదేశ్ ప్రిన్సిపల్ సెక్రటరీ, ఐఎస్ నరహరి, హైకోర్టు అడ్వకేట్ పృథ్వీరాజ్ సింగ్ సంయుక్తంగా రచించిన ఓబీసీల పుస్తకావిష్కరణ సభ -మిగతా 2 లో




## నీట్ యూజీ ఫలితాలు వచ్చేశాయ్

- 100 లోపు ర్యాంకులతో సత్తాచాటిన తెలుగు రాష్ట్రాల విద్యార్థులు

న్యూఢిల్లీ,

ఎంబీబీఎస్, బీడీఎస్ వంటి వైద్య విద్యా కోర్సుల్లో ప్రవేశాలకు గత నెల నిర్వహించిన నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రెన్స్ టెస్ట్ (నీట్-యూజీ) ఫలితాలు విడుదలయ్యాయి. ఈ ఫలితాలను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ శనివారం విడుదల చేసింది.అంతకు ముందు ఫైనల్ కీని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్టీఏ) శనివారం ఉదయం విడుదల చేసింది. ఆ తర్వాత కొన్ని గంటలకే తుది ఫలితాలను ఎన్టీఏ రిలీజ్ చేసింది. అభ్యర్థులకు మెయిల్స్ ద్వారా స్కోర్ కార్డులు అందుతున్నట్లు తెలుస్తోంది. నీట్ యూజీ 2025 పరీక్ష రాసిన విద్యార్థులు -మిగతా 2 లో



## లక్కీ నంబరే కొంపముంచిందా?

- రెండుసార్లు టిక్కెట్ క్యాన్సిల్ చేసుకున్న రూపాని

అహ్మదాబాద్

అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిరిండియా విమాన ప్రమాదంలో మరణించిన గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపాని ప్రయాణానికి సంబంధించి మరో విషయం వెలుగులోకి వచ్చింది. లండన్‌లో ఉన్న తన భార్య, కుమార్తెను కలిసేందుకు వెళ్తున్న రూపానీ -మిగతా 2 లో

## తెలంగాణలో ఐదురోజులు వర్షాలు..

### ఈ జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ..!



హైదరాబాద్,

తెలంగాణలో రాగల ఐదురోజులు భారీ వానలు పడే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. శనివారం ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, గంటకు 40-50 కిలోమీటర్ల వేగంతో -మిగతా 2 లో



## నేటీ నుంచి కెనడాలో జీ7 సదస్సు

- హాజరుకానున్న ప్రధాని మోదీ

న్యూఢిల్లీ

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదివారం నాడు మూడు దేశాల పర్యటనకు వెళ్తున్నారు. ఈనెల 15-16 తేదీల్లో సైప్రస్ లో పర్యటిస్తారు. 16-17 తేదీల్లో కెనడాలోని జీ-7 సదస్సులో పాల్గొంటారు. 18న క్రొయేషియా లో పర్యటిస్తారు. కేంద్ర విదేశాంగ శాఖ శనివారంనాడు ఈ వివరాలను వెల్లడించింది. ఎంఈఏ వివరాల ప్రకారం, సైప్రస్ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలిడెస్ ఆహ్వానం మేరకు ప్రధానమంత్రి మోదీ ఈనెల 15-16 తేదీల్లో ఆ దేశంలో అధికారిక పర్యటన -మిగతా 2 లో

## కేటీఆర్‌పై కేసు నమోదు

- సీఎంపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ ఫిర్యాదు



హైదరాబాద్,

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌పై హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ రెండ్రోజుల కిందట -మిగతా 2 లో

## ఆధార్ అప్‌డేట్ గడువు పొడిగింపు

- మరో ఏడాది పాటు వెసులుబాటు : ఉడాయ్

న్యూఢిల్లీ

దేశంలోని కోట్లాది మంది ఆధార్ కార్డ్ యూజర్లకు ఉడాయ్ మరోసారి భారీ ఉపశమన కలిగించింది. ఆధార్ కార్డులోని వివరాలను అప్‌డేట్ చేసుకునేందుకు గడువును మరోసారి పొడిగించింది. గతంలో జారీ చేసిన ఉత్తర్వుల మేరకు ఆధార్ అప్‌డేట్‌కు చివరి తేదీ జూన్ 14 వరకు ఉండేది. కానీ, దాన్ని జూన్ 14, 2026 వరకు పొడిగిస్తూ నిర్ణయం తీసుకున్నది. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ఉడారు ఈ విషయాన్ని వెల్లడించింది. దాంతో యూజర్లు మరో సంవత్సరం పాటు ఆధార్‌లో తమ వివరాలను అప్‌డేట్ చేసుకునే సదుపాయం లభించనున్నది. ఈ నిర్ణయంతో లక్షలాది -మిగతా 2 లో



# అట్టహాసంగా గద్దర్ అవార్డుల వేడుక

(మొదటి పేజి తరువాయి)

రేవంత్ రెడ్డి అందించారు. మెమెంటోతో పాటు నగదు పరుస్కారం అందచేశారు. అలాగే బాలకృష్ణకు ఎన్టీఆర్ మెమోరియల్ అవార్డును అందచేశారు. ఈ సదర్భంగా అవార్టును అందించినందుకు అల్లు అర్జున, బాలకృష్ణలు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ పరంపర కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి సినీ ,రాజకీయ ప్రముఖులు భారీగా తరలి వచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి చీఫ్ గెస్ట్ గా హాజరయ్యారు. నేషనల్ అవార్డ్ విన్నార్ , 2024 పుష్ప 2కి బెస్ట్ యాక్టర్ గద్దర్ అవార్డ్ విన్నర్ అల్లు అర్జున్ కూడా అటెండ్ అయ్యారు. ఫంక్షన్ లోకి వస్తుండగా మీడియాతో అల్లు అర్జున్ పుష్ప స్టైల్ లో తగ్గేదేలే అంటూ సింబాలిక్ గా చూపించాడు. హీరోలు అల్లు అర్జున్, బాలకృష్ణ, విజయ్ దేవరకొండ, నిర్మాతలు దిల్ రాజ్, అల్లు అరవింద్, సీనియర్ హీరోయిన్స్ సుహాసినీ, జయసుధ, జయప్రద, సింగర్ సునీత, మంగ్లీ.,దర్శకులు రాజమౌళి, సుకుమార్, మురళీ మోహన్, కీరవాణి, సింగర్ రేవంత్ తదితరులు హాజరయ్యారు. ఈ వేడుక ప్రారంభమైన కొద్ది సేపటికి సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు. సీఎం రేవంత్ రెడ్డి, హీరో అల్లు అర్జున్ హాగ్ చేసుకోవడం ఈ కార్యక్రమంలో స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచింది. తమన్ మ్యూజిక్ షో, స్పెషల్ డాన్స్‌లు ఆకట్టుకున్నాయి. దేశ వ్యాప్తంగా తగ్గేదేలే డైలాగ్ ఎంత ఫేమస్ ప్రత్యేక చెప్పాల్సిన పనిలేదు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారి తెలుగు చలనచిత్ర పరిశ్రమకు తెలంగాణ ప్రభుత్వం అవార్డులు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నంది అవార్డులు ఇవ్వగా 2014 నుంచి ఆ ప్రక్రియ ఆగిపోయింది. మళ్లీ 10 ఏండ్ల తర్వాత ఇప్పుడు గద్దర్ అవార్డ్స్ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పురస్కారాలను అందిస్తోంది.2014 నుంచి 2024 వరకు అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన సినిమాలకు, నటు-లు, దర్శకులు, టెక్నిషియన్లకు ప్రభుత్వం అవార్డులను ప్రకటించిన సంగతి తెలిసిందే.. సీఎం రేవంత్ రెడ్డి ఉత్తమ నటీనటులకు అవార్డులు ప్రదానం చేసారు.

# జగన్‌తో ములాఖత్ అయి కృష్ణా జలాల దోపిడీ

(మొదటి పేజి తరువాయి)

సంప్రదించలేదని ప్రశ్నించారు. ఎపి రోజూ 3 టిఎంసిలు మళ్లిస్తుంటే కెసిఆర్ చోద్యం చూశారని.. జగన్, కెసిఆర్ మధ్య అవగాహనతోనే తెలంగాణ నీటిని ఎపికి దోచిపెట్టారని పేర్కొన్నారు. ఏపీ ప్రభుత్వం నిర్మించతలపెట్టిన గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు విషయంలో తెలంగాణ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్‌రావు చేసిన ఆరోపణలను మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తోసిపుచ్చారు. గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుపై నిర్ణయాత్మకంగా వ్యవహరిస్తున్నాం. జనవరి 22న కేంద్ర జలశక్తి, ఆర్థికశాఖ మంత్రులకు లేఖ రాశాను. ఆ ప్రాజెక్టుపై అభ్యంతరాలు తెలిపాను. బనకచర్ల ప్రాజెక్టుపై కాంగ్రెస్ పార్టీ మౌనం వహించలేదు. చట్టపరంగా ముందుకెళ్తున్నాం. హరీశ్‌రావు వాదనలు నిరాధారం, తప్పుదారి పట్టించేలా ఉన్నాయని మండిపడ్డారు. నదీ జలాల హక్కులపై తెలంగాణకు నష్టం చేసింది బీఆర్ఎస్సేనని ఆరోపించారు. పదేళ్ల పాలనా కాలంలో కృష్ణానది వాటాను కేవలం 299 టీఎంసీలకే పరిమితం చేశారు. బీఆర్ఎస్ హయాంలోనే ముచ్చుమర్రి, మాల్యాల నుంచి నీటిని తరలించారు. రాయలసీమ ఎత్తిపోతలపై అపెక్స్ కౌన్సిల్‌ను మీరెందుకు సంప్రదించలేదు. ఏపీ..రోజూ 3 టీఎంసీలు మళ్లిస్తోంటే కేసీఆర్ చోద్యం చూశారు. జగన్, కేసీఆర్ మధ్య అవగాహనతోనే తెలంగాణ నీటిని ఏపీకి దోచిపెట్టారని ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆరోపించారు. ఇవన్నీ కప్పిపుచ్చి బనకచర్ల ప్రాజెక్టు గురించి బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు చేసిన ఆరోపణలను చేయడాన్ని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తోసిపుచ్చారు. గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుపై నిర్ణయాత్మకంగా వ్యవహరిస్తున్నామని ఆయన అన్నారు. జనవరి 22న కేంద్ర జలశక్తి, ఆర్థికశాఖ మంత్రులకు లేఖ రాశానని.. బనకచర్ల ప్రాజెక్టుపై అభ్యంతరాలు తెలిపినట్లు- పేర్కొన్నారు. బనకచర్ల ప్రాజెక్టుపై కాంగ్రెస్ పార్టీ మౌనం వహించలేదని.. ప్రాజెక్టుపై చట్టపరంగా ముందుకెళ్తున్నామని తెలిపారు. ఈ విషయంలో హరీశ్‌రావు వాదనలు నిరాధారం, తప్పుదారి పట్టించేలా ఉన్నాయని ఉత్తమ్ మండిపడ్డారు.

# బీసీల్లో భరోసా కల్పించే నాయకత్వం కావాలి

(మొదటి పేజి తరువాయి)

శనివారం హైదరాబాద్ నాంపల్లిలోని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీ ఆడిటోరియంలో జరిగింది. ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్సీ.. టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్‌గౌడ్, ఎమ్మెల్సీలు అద్దంకి దయాకర్, దాసోజు శ్రవణ్ హాజరై పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటల మాట్లాడుతూ.. సమాజహితం కోరుతూ ఐఏఎస్ అధికారి నరహరి పుస్తకం రాయడం అభినందనీయమన్నారు. బీసీల్లో చైతన్యం, సామాజిక స్పృహ వచ్చింది కానీ తాను ఉన్నానంటూ భరోసా కల్పించే నాయకత్వం రావాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్సీ, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్‌గౌడ్ మాట్లాడుతూ.. తమ పార్టీ అధినేత రాహుల్ గాంధీ బీసీ నినాదాన్ని భుజానికి ఎత్తుకొని జోడో యాత్ర చేపట్టారన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలో సర్వే శాస్త్రీయబద్ధంగా జరిగిందన్నారు. బీసీలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగంలో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ అసెంబ్లీ, శాసనమండలిలో రెండు బిల్లులను ఆమోదించామన్నారు. ఈ బిల్లులను కేంద్రం తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని తెలిపారు. బీసీలంతా కులాలు పక్కనపెట్టి, హక్కుల కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. యువత పుస్తకాలు చదివి గత చరిత్ర తెలుసుకోవాలని, అప్పుడే భవిష్యత్‌కు ముందడుగు వేసుకోవచ్చని చెప్పారు. ఎమ్మెల్సీ దాసోజు శ్రావణ్ మాట్లాడుతూ.. అన్ని రంగాల్లో బీసీలను అణగదొక్కుతున్న పరిస్థితి ఉందని, చట్ట సభల్లో ప్రాతినిధ్యం కోసం పోరాటం చేయాలని అన్నారు. ఐఏఎస్ అధికారి నరహరి మాట్లాడుతూ.. దేశంలో 80 కోట్ల మంది ఓబీసీల ఆశయాలు, ఆశలు, సమస్యలు, వాటి పరిష్కారాలపై 'ఓబీసీల పోరుబాట' పుస్తకాన్ని రాశానని తెలిపారు. ప్రభుత్వ నిర్ణయాలు, బడ్జెట్‌లో నిధులు, సంక్షేమ పథకాలు ఎవరికి, ఏ వర్గానికి ఎంత అందుతున్నాయో తెలియాలంటే కులగణనతోనే సాధ్యమన్నారు. జనాభా ప్రకారం ఓబీసీలకు రాజకీయ రిజర్వేషన్లు అమలు చేస్తే, అధికారంతోపాటు సామాజిక న్యాయం సాధ్యమవుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఐబీఎస్పీ జాతీయ సమన్వయకర్త, మాజీ డీజీపీ డాక్టర్ జె.పూర్ణచంద్రరావు, టీఎస్ఎండీసీ చైర్మెన్ ఈరవత్రి అనిల్ కుమార్, తెలంగాణ వాటర్ రిసోర్సెస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ వి.ప్రకాష్, రిటైర్డ్ ఐఏఎస్ చిరంజీవులు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో ఐదురోజులు వర్షాలు..

(మొదటి పేజి తరువాయి)

గాలులు వీస్తాయని చెప్పింది. ఆదివారం రంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో భారీ వర్షాలు పడుతాయని పేర్కొంది.సోమవారం వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో.. మంగళవారం భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం జిల్లాల్లో.. బుధశారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో భారీ వర్షాలు కురిసేందుకు అవకాశం ఉందని పేర్కొంది. ఉరుములు, మెరుపులు, గంటకు 40-50 కిలోమీటర్ల వేగంతో ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు పడుతాయని వివరించింది. ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. ఇదిలా ఉండగా.. గడిచిన 24గంటల్లో సిద్దిపేట, కామారెడ్డి, సంగారెడ్డి, వరంగల్, నల్గొండ, కొత్తగూడెం, వికారాబాద్, భువనగిరి, గద్వాల, నాగర్ కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిశాయి. అత్యధికంగా భువనగిరి జిల్లా దత్తప్పగూడలో 7.8 సెంటీమీటర్లు, సిద్దిపేట జిల్లా కొమురవెల్లిలో 6.6 సెంటీమీటర్లు వర్షాపాతం నమోదైందని టీజీడీపీఎస్ వివరించింది.

## ఆధార్ అప్‌డేట్ గడువు పొడిగింపు

(మొదటి పేజి తరువాయి)

మందికి ఊరట కల్పించనుందని ఉడారు పేర్కొంది. ఆధార్‌ను ఎవరైనా యూజర్లు తమ తాజా సమాచారంతో అప్‌డేట్ చేసుకునేందుకు అవసరమైన డాక్యుమెంట్లను 'మై ఆధార్' పోర్టల్ ద్వారా ఉచితంగా అప్‌లోడ్ చేసుకునేందుకు వీలుంది. ప్రస్తుతం ఉన్న డేటాలో ఏవైనా మార్పులుంటే దానికి ఉడారు అవకాశం కల్పిస్తున్నది. ఇందులో భాగంగా యూజర్లు అడ్రస్‌ను ఉచితంగా మార్చుకోవచ్చు. వాస్తవానికి వివాహం జరిగిన వారు.. వలస వెళ్లేవారు.. ఉద్యోగరీత్యా వివిధ చోట్లకు వెళ్లేవారి చిరునామా మారుతూ ఉంటుంది. ఈ క్రమంలో ఉడారు నిర్ణయం వీరికి ఎంతో ఉపయోగకరంగా ఉండనున్నది. వాస్తవానికి ఆధార్ తీసుకొని పదేండ్లు పూర్తయిన వారంతా తప్పనిసరిగా తమ ఆధార్ వివరాలను అప్‌డేట్ చేసుకోవాలని ఉడారు సూచించిన విషయం తెలిసిందే. గతంలో ఈ ప్రక్రియ కోసం ఆధార్ కేంద్రాల్లో రూ.50 వసూలు చేసే వారు. అదే అవకాశాన్ని ఆన్‌లైన్‌లో ఉచితంగా చేసుకునేందుకు ఉడారు వీలుకల్పిస్తున్నది.

## కేటీఆర్‌పై కేసు నమోదు

(మొదటి పేజి తరువాయి)

ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు, అలాగే సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన వీడియోలను సైబర్ క్రైమ్ పోలీసులకు అందజేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పట్ల కేటీఆర్ మాట్లాడిన మాటలు అవమానకరంగా ఉన్నాయని, ఆ వ్యాఖ్యలు సీఎం ప్రతిష్టను దెబ్బతీసే విధంగా ఉన్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆ వ్యాఖ్యలు సామాజిక శాంతిని భంగపరిచే విధంగా ఉన్నా యని బల్మూరి వెంకట్ ఫిర్యాదులో తెలిపారు. ఇదిలావుండగా, టీపీసీసీ లీగల్ సెల్ అడ్వకేట్ భానుచందర్ కూడా కేటీఆర్ వ్యాఖ్యలపై శనివారం చిక్కడపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అయితే, రాజకీయ కక్షలో భాగంగానే తమ నేతపై కేసులు పెడుతున్నారని బీఆర్ఎస్ నేతలు ఆరోపిస్తున్నారు.

## నీట్ యూజీ ఫలితాలు వచ్చేశాయ్

(మొదటి పేజి తరువాయి)

అధికారిక వెబ్‌సైట్ https://neet.nta.nic.in ద్వారా ఫలితాలను చెక్ చేసుకోవచ్చని ఎన్టీఏ వెల్లడించింది. ఈ ఫలితాల్లో రాజస్థాన్‌కు చెందిన మహేశ్ కుమార్ ఫస్ట్ ర్యాంక్ సాధించారు. మధ్యప్రదేశ్‌కు చెందిన ఉత్కర్ష్ అవదియా రెండో ర్యాంకు, మహారాష్ట్రకు చెందిన క్రిషాంగ్ జోషి మూడో ర్యాంక్, ఢిల్లీ-ఎన్సీటీకి చెందిన మృణాల్ కిషోర్ ఝా నాలుగో ర్యాంక్, అవికా అగర్వాల్ ఐదో ర్యాంక్ సాధించారు. ఇక ఈ ఫలితాల్లో తెలంగాణ విద్యార్థులు టాప్ 100లో పలు ర్యాంకులను సాధించారు. జీవన్ సాయికుమార్ 18వ ర్యాంక్.. షణ్ముఖ నిషికాంత్ అక్షింతల 37వ ర్యాంక్, ఎం వరుణ్ 46వ ర్యాంక్, వై షణ్ముఖ్ 48వ ర్యాంక్, విదిశా మాజీ 95వ ర్యాంకులను కైవసం చేసుకున్నారు. ఏపీకి చెందిన కార్తీక్ రామ్ కిరిటి 19వ ర్యాంకు, కొడవటి మోహిత్ శ్రీరామ్ 56వ ర్యాంక్, దేశిన సూర్య చరణ్ 59వ ర్యాంక్, పి. అవినాశ్ 64వ ర్యాంక్, వై. సమీర్ కుమార్ 70వ ర్యాంక్, టి. శివమణిది 92వ ర్యాంక్ సాధించారు. తెలంగాణ రాష్ట్రంలో 33 ప్రభుత్వ మెడికల్, రెండు డీమ్డ్, 29 ప్రైవేట్ మెడికల్ కాలేజీలున్నాయి. వీటిలో మొత్తంగా 8,515 ఎంబీబీఎస్ సీట్లున్నట్లు సమాచారం. గత నెల మే 4వ తేదీన దేశవ్యాప్తంగా జరిగిన నీట్ యూజీ పరీక్షకు 20.8 లక్షల మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారు. 5,400కు పైగా కేంద్రాల్లో పటిష్ఠ భద్రత మధ్య ఈ పరీక్షను నిర్వహించారు. విదేశాల్లోని 14 కేంద్రాల్లోనూ నీట్ యూజీ పరీక్ష జరిగింది. ఈ సారి నీట్ యూజీ పరీక్షకు హాజరయ్యే వారి సంఖ్య తగ్గింది. నిరుడు జాతీయంగా 23లక్షలకుపైగా అభ్యర్థులు ఈ పరీక్షలకు హాజరు కాగా, ఈ సారి 20లక్షల మంది మాత్రమే రాశారు. ఈ సారి తెలంగాణ రాష్ట్రం నుంచి 72,507 మంది అభ్యర్థులు నీట్ యూజీ పరీక్షను రాశారు.

## మావోయిస్టులకు ఎదురుదెబ్బ..

(మొదటి పేజి తరువాయి)

పోలీసులు, హాక్ ఫోర్స్ సంయుక్త బృందం ప్రత్యేక ఆపరేషన్ నిర్వహించింది. ఈ క్రమంలో ఆ ప్రాంతంలో బలగాలు సెర్చ్ ఆపరేషన్ నిర్వహిస్తుండగా ఎన్‌కౌంటర్ జరిగింది. నక్సల్స్ నుంచి పెద్దమొత్తంలో మందుగుండును స్వాధీనం చేసుకున్నారు. సమాచారం మేరకు.. పచామా దాదర్ దట్టమైన అడవుల్లో మావోల కదలికలపై పోలీసులకు పక్కా సమాచారం అందింది. దాంతో భద్రతా దళాలు ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టి సెర్చ్ ఆపరేషన్ ప్రారంభించాయి. ఈ సమయంలో మావోయిస్టులు కాల్పులు జరిపారు. దాంతో భద్రతా బలగాలు సైతం తిరిగి కాల్పులు జరుపడంతో నలుగురు మావోలు మరణించారు.మావోయిస్టుల నుంచి గ్రెనేడ్ లాంచర్, ఎస్ఎల్ఆర్, నాలుగు రైఫిల్స్, ఇతర ఆయుధాలు, సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. చనిపోయిన వారంతా జీఆర్‌బీ (గోండియా-రాజ్‌నంద్‌గావ్-బాలాఘాట్)కు చెందిన వారని ఎస్పీ ఆదిత్య మిశ్రా తెలిపారు. ఎన్‌కౌంటర్ తర్వాత సెర్చ్ ఆపరేషన్ కొనసాగిస్తున్నట్లు ఎస్పీ పేర్కొన్నారు. ఇంకా అటవీ ప్రాంతంలో మావోలు ఉన్నట్లుగా అనుమానిస్తున్నారు. ఇటీవల బాలాఘాట్ ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన ఆదిత్య మిశ్రా.. మిషన్-2026లో భాగంగా మావోల నిర్మూలనకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు.

## నేటీ నుంచి కెనడాలో జీ7 సదస్సు

(మొదటి పేజి తరువాయి)

జరుపుతారు. రెండు దశాబ్దాలుగా ఆ దేశంలో భారత ప్రధాని పర్యటించడం ఇదే ప్రథమం. అధ్యక్షుడు క్రిస్టోడౌలిడెస్‌తో చర్చల అనంతరం లిమాసోల్‌లో వ్యాపార దిగ్గజాలను ఉద్దేశించి మోదీ ప్రసంగిస్తారు. రెండు దేశాల మధ్య దౌపాక్షిక సంబంధాల పటిష్టతకు మోదీ పర్యటన దోహదం కానుంది. అనంతరం కెనడాకు మోదీ బయలుదేరి వెళ్తారు. కెనడా ప్రధాని మార్క్ కార్నే ఆహ్వానం మేరకు జూన్ 16-17 తేదీల్లో జరిగే జీ-7 సదస్సులో మోదీ పాల్గొంటారు. జీ-7 సదస్సులో మోదీ పాల్గొనడం వరుసగా ఇది ఆరోసారి. సదస్సు సందర్భంగా పలు ద్వైపాక్షిక సమావేశాల్లోనూ ప్రధాని పాల్గొంటారు. ప్రధాని తన పర్యటన చివర్లో క్రొయేషియాలో పర్యటిస్తారు. క్రొయేషియా ప్రధాని ఆండ్రెజ్ ప్లెంకోవిక్ ఆహ్వానం మేరకు జూన్ 18న ఆ దేశంలో అధికారిక పర్యటన జరుపుతారు. క్రొయేషియాలో భారతదేశ ప్రధానమంత్రి ఒకరు పర్యటించనుండటం ఇదే మొదటిసారి. ద్వైపాక్షిక సంబంధాల్లో ప్రధాని పర్యటన ఒక మైలురాయి కానుంది. ప్రధాని ప్లెంకోవిక్, అధ్యక్షుడు జోరన్ మిలనోవిక్‌తో మోదీ సమావేశమవుతారు. యూరోపియన్ యూనియన్ భాగస్వాములతో మరింత పటిష్ట బంధాల గురించి చర్చిస్తారు.

## లక్కీ నంబరే కొంపముంచిందా?

(మొదటి పేజి తరువాయి)

అంతకుముందు రెండుసార్లు వెళ్లేందుకు సిద్ధమై టికెట్ రద్దు చేసుకున్నట్లు తెలిసింది. చివరకు మూడోసారి బయలుదేరినప్పటికీ గమ్యాన్ని చేరకముందే విమాన ప్రమాదంలో ఆయన ప్రాణాలు కోల్పోయారు. అంతేకాదు ఆయన లక్కీ నంబర్‌గా భావించే '1206' సంఖ్య కలిగిన తేదీనే ఆయనకు చివరి ప్రయాణం అయ్యింది. రూపాణీ వ్యక్తిగత వాహనాలన్నీ అదే నంబరుతో ఉన్నట్లు సమాచారం. అయితే ఆ లక్కీ నెంబరే గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీ ప్రాణం తీసిందనే ఓ చర్చ అయితే ప్రస్తుతం వైరల్ అవుతోంది. విజయ్ రూపానీ లక్కీ నెంబర్ 1206. ఆయన ముఖ్యమంత్రిగా ఉండగా.. ఈ నెంబరే తన అధికారిక వాహనానికి పెట్టుకున్నారు. అలాగే ఆయన సొంత వాహనాలు.. కారు, స్కూటర్‌లకు సైతం ఇదే నెంబర్ వచ్చేలా ఆయన చూసుకున్నారు. అయితే ఆయన.. తన లండన్ ప్రయాణాన్ని సైతం లక్కీ నెంబర్ వచ్చేలా చూసుకున్నారు. కానీ తాను ఒకటి తలిస్తే దైవం ఒకటి తలిచినట్లుగా.. ఆ రోజు ప్రయాణమే ఆయనకు చివరి ప్రయాణం కావడం గమనార్హం.ఈ లక్కీ నెంబర్ రోజు తన ప్రయాణాన్ని ఆయన వరుసగా రెండు సార్లు టికెట్ బుక్ చేసుకుని మరీ రద్దు చేసుకున్నారు. మాజీ సీఎం విజయ్ రూపానీ కుమార్తె లండన్‌లో ఉన్నత విద్యను అభ్యసిస్తోంది. ఈ నేపథ్యంలో విజయ్ రూపానీ భార్య ఇప్పటికే లండన్‌లో కుమార్తె వద్ద ఉన్నారు. దీంతో కుమార్తె వద్ద కొన్ని రోజులు ఉండి.. తిరుగు ప్రయాణంలో భార్యను తన తీసుకు రావాలని మాజీ సీఎం విజయ్ రూపానీ భావించారు. అందులో భాగంగా తొలుత లండన్ వెళ్లేందుకు మే 19వ తేదీన ఆయన విమాన టికెట్ బుక్ చేసుకున్నారు. ఆ తర్వాత దీనిని రద్దు చేసుకున్నారు. అనంతరం జూన్ 5వ తేదీన లండన్ వెళ్లాలని ఆయన భావించారు. కానీ ఆ టికెట్‌ను సైతం ఆయన రద్దు చేసుకున్నారు. చివరగా తన లక్కీ నెంబర్ కలిసేలా జూన్ 12వ తేదీన ఆయన లండన్ వెళ్లాలని నిర్ణయించుకున్నారు. దీంతో ఎయిర్ ఇండియా విమానంలో 12డీ నెంబర్ సీటును ఆయన ప్రత్యేకంగా బుక్ చేసుకున్నారు. ఆ క్రమంలో ఈ ప్రయాణంలో తన లక్కీ నెంబర్‌గా భావించిన రోజే ఆయన మరణించారు. జూన్ 12వ తేదీ 1.38 గంటలకు గుజరాత్‌లోని అహ్మదాబాద్ నుంచి లండన్ బయలుదేరిన ఎయిర్ ఇండియా విమానం కొన్ని నిమాషాలకే కుప్ప కూలి మంటల్లో దగ్ధమైంది. అందులో రూపానీ కూడా ఉన్నారు.

-మిగతా

# అనుభవమే ఆయుధం



-అమిత్ రెడ్డి అద్భుత ప్రయాణం
-గోదావరిఖనిలో ఉత్తమ విద్యకు మార్గం
సవాళ్లకు చెక్ చెప్పిన అమిత్ రెడ్డి.
- చైతన్య హై స్కూల్,-గ్లోబల్ ఎడ్జ్ క్యాంపస్, సంజయ్ గాంధీ నగర్,




**14 జూన్ సామాజిక తెలంగాణ పెద్దపల్లి జిల్లా గోదావరిఖని న్యూస్**

గోదావరిఖని కు అధికారిక గుర్తింపు ఉంది అని ఎంఈఓ అధికారిక ప్రకటన చేశారు.ఇటీవల ఎదురైన అనేక అవాంఛనీయ పరిస్థితులను ధైర్యంగా ఎదుర్కొని, తన విద్యాసంస్థకు సంబంధించి ఉన్న అనుమానాలను తొలగించి, పూర్తిగా అధికారిక గుర్తింపులు పొందారని స్పష్టం చేశారు.ఈ విద్యాసంస్థ స్థాపనకు వ్యతిరేకంగా వ్యవహరిస్తూ, తప్పుడు ప్రచారాలు, అవరోధాలు సృష్టించినప్పటికీ, అమిత్ రెడ్డి న్యాయబద్ధమైన మార్గంలో అన్నీ ఎదుర్కొంటూ ముందుకు సాగారు. విద్యాశాఖలోని కొంతమంది అధికారుల తప్పుడు వ్యాఖ్యలు, అనుమతులపై వచ్చిన ఆరోపణలను పూర్తి స్థాయిలో తేల్చి, పాఠశాలకు అవసరమైన అన్ని అనుమతులు, గుర్తింపులు ఉన్నట్లు అధికారికంగా నిరూపించారు. ఈ ప్రకటనతో గోదావరిఖని ప్రాంతంలో "శ్రీ చైతన్య హై స్కూల్" గ్లోబల్ ఎడ్జ్ క్యాంపస్ సంజయ్ గాంధీ నగర్, విద్యాసంస్థ పూర్తిగా చట్టబద్ధంగా కొనసాగుతుందనేది స్పష్టమైంది. ఈ విజయంతో, విద్యార్థులు, తల్లిదండ్రులు, మరియు విద్యాపరంగా అభివృద్ధి కోరే ప్రతి ఒక్కరికీ ఇది గౌరవకరమైన విజయం.యువ డైరెక్టర్ అమిత్ రెడ్డి గారికి అభినందనలు ః ధైర్యం, దృఢత, నిజాయితీతో సవాళ్లను ఎదుర్కొని విజయం సాధించిన యువ నాయకుడికి గౌరవ సూచకంగా వందనం.అమిత్ రెడ్డి అద్భుత ప్రయాణయి అమిత్ రెడ్డి , డైరెక్టర్, శ్రీ చైతన్య హై స్కూల్ -గ్లోబల్ ఎడ్జ్ క్యాంపస్, గోదావరిఖని, ఒక ప్రతిభావంతుడు, గ్లోబల్ విజన్ కలిగిన విద్యావేత్త. ఆయన గత అనుభవం, విద్యా నైపుణ్యాలు, వృత్తి ప్రగతి ఇవన్నీ ఈ ప్రాంత విద్యా రంగానికి అద్భుత మార్గనిర్దేశకంగా నిలుస్తున్నాయి.అమెరికాలోని డిస్కవరి ఛానల్స్ వంటి అగ్రశ్రేణి సంస్థల్లో అనేక పదవుల్లో పని చేసిన అమిత్ రెడ్డి , యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాలోనే విద్యను అభ్యసించారు. ఆయనకు బహుళ మాస్టర్స్ డిగ్రీలు ఉండగా, University of South Florida, Germany Schiller Unibersity వంటి అంతర్జాతీయ విశ్వవిద్యాలయాల్లో కూడా ఉద్యోగానుభవం ఉంది.అంతేకాక, హైదరాబాద్‌లోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ వంటి ప్రముఖ విద్యాసంస్థల్లో డైరెక్టర్‌గా సేవలు అందించారు. ఇప్పుడు, అంతర్జాతీయ స్థాయిలో వచ్చిన ఈ విశాలమైన అనుభవాన్ని, ప్రామాణిక విద్యను గోదావరిఖని వంటి పట్టణాలకు తీసుకురావాలనే సంకల్పంతో అడుగుపెట్టారు.ఆయనకు ఎదురైన వివిధ అవరోధాలు, స్థానిక స్థాయిలో వచ్చిన ఒత్తిళ్లు అన్నిటినీ ధైర్యంగా ఎదుర్కొని, తన పాఠశాలకి అవసరమైన అన్ని అనుమతులు, గుర్తింపులు ఉన్నాయని స్పష్టంగా రుజువు చేశారు. తప్పుడు ప్రచారాలు, అవాంఛనీయ ఆరోపణల నుంచి బయటపడుతూ, శ్రీ చైతన్య హై స్కూల్ - గ్లోబల్ ఎడ్జ్ క్యాంపస్‌ను పూర్తిగా చట్టబద్ధమైన, ప్రామాణిక విద్యాసంస్థగా నిలబెట్టారు.ఈ నేపథ్యంలో, గోదావరిఖని వంటి పట్టణాల్లోని తల్లిదండ్రులు మరియు విద్యార్థులకు, మేటి విద్యను అందించేందుకు అమిత్ రెడ్డి అద్భుతమైన అంతర్జాతీయ అనుభవం, విజన్ ఎంతో ఉపయోగపడుతుంది.ఈ స్థాయి నిపుణులు చిన్న పట్టణాల వైపు వచ్చి మార్పును తీసుకురావాలన్నదే నిజమైన సేవ.యువ డైరెక్టర్ అమిత్ రెడ్డి గారికి అభినందనలు ః ఆయన దృఢ సంకల్పం, విజ్ఞానం, సేవా దృక్పథం గోదావరిఖని భవిష్యత్తును వెలుగులోకి తీసుకురావాలని ఆశిస్తున్నాం.

# కాంగ్రెస్ ప్రభుత్వం తోనే పేద ప్రజల అభివృద్ధి

-డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ రామ్ చందర్ నాయక్

**నరసింహుల పేట సామాజిక తెలంగాణ జిల్లా మహబూబాబాద్**

పేద ప్రజల అభివృద్ధి అంటేనే కాంగ్రెస్ పార్టీ అని ప్రజా ప్రభుత్వమని డోర్నకల్ నియోజకవర్గ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ శాసనసభ ఉప సభాపతి జాటోత్ రాంచందర్ నాయక్ అన్నారు. శనివారం నరసింహులపేట మండలంలోని పెద్ద నాగారం ఉమ్మడి గ్రామపంచాయతీ పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల తొలి విడత కార్యక్రమంలో అర్హులైన పేద ప్రజలకు ముగ్గు పోసి ఇల్లును ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ప్రభుత్వం ద్వారా ప్రతి పేదోడి సొంతింటి కల నెరవేరుస్తూ అందరికీ అభివృద్ధి ఫలాలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని అందరూ సహకరించాలని వారు కోరారు. సంవత్సరం నర కాలంలోనే అనేక రకాల అభివృద్ధి కార్యక్రమాలు చేసి అభివృద్ధి పథంలో డోర్నకల్ నియోజకవర్గాన్ని ముందుకు తీసుకు వెళ్తున్నానని వారు అన్నారు. రానున్న రోజుల్లో నాలుగు విడుదలలో అందరికీ ఇందిరమ్మ ఇల్లు అందే విధంగా కృషి చేస్తానని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్



రమేష్ బాబు మండల అభివృద్ధి అధికారి కిన్నెర యాకాయ్య హౌసింగ్ ఏఈ సుగుణాకర్ రావు రెవెన్యూ అధికారి అఖిల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజశేఖర్ జిల్లా యూత్ కాంగ్రెస్ నేత సతీష్ గౌడ్ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సోమిరెడ్డి సీనియర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అలవాల శ్రీనివాస్ మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు శేరి రామకృష్ణ గాడిదల సోమలింగం మధుబాబు నరేష్ గుండ గాని వెంకన్న గౌడ్ అశోక్ రెడ్డి అనిల్ రాజేందర్ రాజు భాస్కర్ బోనాల ప్రవీణ్ వెంకట్ రెడ్డి పాపా నాయక్ లాలూ నాయక్ వీరు నాయక్ శంకర్ నాయక్ మెహబూబ్ ఖాన్ దోమల యాదగిరి గౌడ్ గాడి పెల్లి శ్రీనివాస్ గౌడ్ చల్ల మధుకర్ రెడ్డి రమేష్ లచ్చు ఈరన్న రాజేందర్ నాయక్ కాస యాకయ్య కొంపల్లి యాకన్న ఉపేందర్ గౌడ్ వీరన్న నాయక్



రాజు నాయక్ ముఖేష్ అనిల్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదానం చేసిన ఎమ్మెల్యే ఎం. ఎస్. రాజ్ ఠాకూర్

**14 జూన్ సామాజిక తెలంగాణ పెద్దపల్లి జిల్లా గోదావరిఖని న్యూస్**

రామగుండం శాసనసభ్యులు ఎం. ఎస్. రాజ్ ఠాకూర్ ఈరోజు ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన స్వయంగా రక్తదానం చేసి మానవతా విలువలకు గౌరవం చాటారు. తన ఉదాహరణతో యువతను రక్తదానానికి ప్రోత్సహిస్తూ మంచి సందేశం అందించారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది, సింగరేణి అధికారులు, స్థానిక యువత, గణనీయమైన సంఖ్యలో రక్తదాతలు పాల్గొన్నారు. రక్తదానం చేసిన తర్వాత ఎమ్మెల్యే మాట్లాడుతూ - "రక్తదానం ఒక ప్రాణదానం. ఇది చేసే వారు నిజమైన హీరోలు. ప్రతి ఆరోగ్యవంతుడు సంవత్సరానికి కనీసం




రెండు సార్లు రక్తదానం చేయాలి. దీనివల్ల ఎదుటి జీవితాన్ని రక్షించడమే కాకుండా, మన ఆరోగ్యానికి కూడా మేలు జరుగుతుంది" అని చెప్పారు.ప్రభుత్వ ఆసుపత్రిలో రక్త నిల్వలు ఎప్పుడూ భద్రంగా ఉండేలా చూడాలని, అత్యవసర సమయంలో ఎటువంటి లోటు లేకుండా ముందస్తు ఏర్పాట్లు ఉండాలన్నది ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సూచన. ఆసుపత్రి వర్గాలు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పలువురు యువత రక్తదానం చేయడం విశేషం. రక్తదానం చేస్తూ యువతీయువకులు 'జీవితం కోసం బహుమానం రక్తదానం' అనే నినాదంతో ముందుకు రావడం గమనార్హం.అయితే, ఈ దినోత్సవం సందర్భంగా జరిగిన ఈ కార్యక్రమం రామగుండం నియోజకవర్గానికి ఆదర్శంగా నిలుస్తోంది అని అన్నారు..

# పెర్కిట్ కోటార్మూర్ బస్టాండ్ నుండి మామిడిపల్లి వరకు పాదాచారుల రోడ్డు మాయం

**కొందరు వాటిపై దుకాణాలు నిర్మించి అద్దెలు కూడా వసూలు**

**గత మున్సిపల్ కమిషనర్ వాటిని తొలగించినా మళ్ళీ అదే తంతు**









**సామాజిక తెలంగాణా (ఆర్మూర్ )**

ఆర్మూర్ నియోజక వర్గ పరిధిలోని పెర్కిట్, కోటార్మూర్ ఆర్మూర్ మామిడిపల్లి లోని పాదాచారులకోసం నిర్మించిన ఫుట్ పాత్ ఇప్పుడు అన్యాక్రాంతుల చేతులలో కబ్జాకు గురైంది. దీనితో పాదాచారులకే కాకా వాహన దారులు తమ వాహనాలను రోడ్డుపక్కన గల ఫుట్ పాత్ ను ఆనుకొని ఉన్న రోడ్డుపై నిలపడం కష్టం కావడం తో రోడ్డుపై గల తెల్ల చారను దాటి నిలపడం తో నిబంధనలకు విరుద్దం కావడం తో పోలీస్ వారు వారి వాహనాలపై చలానాలు విధించడం జరగడం సాధారణ విషయం అయ్యింది.ఈ విషయం పై గత మున్సిపల్ కమీషనర్ దుకాణాల పై స్పందించి తొలగించడం జరిగింది. కానీ ప్రస్తుతం కొందరి అందదండలను చూసుకుని యాతేచ్ఛగా దుకాణాలను నిర్మించి ఇష్టారీతిగా వ్యాపారం చేయడం జరుగుతుంది,ప్రస్తుతం ఇదే కాకుండా రోడ్డు ఇరుపక్కల నుండి వస్తున్న వాహనాలకు ఎంతో ఇబ్బంది జరగడం తో పాటు ఎన్నో ప్రమాదాలకు గురి కావడం జరుగుతుంది. ఈ విషయానికి అసలు కారకులైన పాదాచారుల రోడ్డును కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకొని, వాటిపై నిర్మించిన దుకాణాలను తొలగించాల్సిన బాధ్యత మున్సిపల్ కమీషనర్ అలాగే పోలీస్ వారి పై ఎంతో ఉందని ప్రజలు కోరుకుంటున్నాను.

# బీజేపీ మండల శాఖ కార్యవర్గం నియామకం

**బిజెపి మండల అధ్యక్షులు బాయిలింగ రెడ్డి**

**జగిత్యాల సామాజిక తెలంగాణ జిల్లా ప్రతినిధి**



భారతీయ జనతా పార్టీ ఇబ్రహీంపట్నం మండల శాఖ కార్యవర్గన్ని నియమించినట్లు ప్రకటన చేయబడింది. బిజెపి జగిత్యాల జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు ఆదేశాలతో, మండల అధ్యక్షుడు బాయి లింగారెడ్డి నేతృత్వంలో ఈ కార్యవర్గాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. సభ్యులు: 1) ఉపాధ్యక్షులు: ఇల్లెందుల తిరుమల చారీ, కౌడ రమేష్, కంఠం దేవన్న, గుండేటి సతీష్ 2) ప్రధాన కార్యదర్శులు: సుంచు రణధీర్, పంతంగి వెంకటేష్ యాదవ్ 3) కార్యదర్శులు: ఎల్ల శ్రీనివాస్, కోటగిరి వెంకటస్వామి, భాశెట్టి గణేష్, గుండాల శ్రీహరి 4) కోశాధికారి: లవంగ రాజశేఖర్ 5) కార్యవర్గ సభ్యులు: కట్కం రాజేష్, మహాజన్ శ్రీకాంత్, తొగరి రాజశేఖర్, ఎడిపల్లి రాజారెడ్డి, గుజ్జే గంగాధర్, గడ్డం రమేష్ రెడ్డి, క్యాతమ్ రాజారెడ్డి, R. భూమారెడ్డి, గూడురు గణేష్, వేముల లింగారెడ్డి, నేరెళ్ల సత్య గౌడ్, సంగేపు ముఖేష్, తోట వనిత, భూక్యా దేవీలాల్, తీగల శ్రీధర్ రెడ్డి. ఈ నియమకం తక్షణమే అమల్లోకి వస్తుందని బిజెపి మండల అధ్యక్షులు బాయి లింగారెడ్డి తెలిపారు. ఈ కమిటీ సభ్యులందరికీ హృదయపూర్వకంగా శుభాకాంక్షలు తెలిపారు భారత ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వన్ని బలపరుస్తూ నిజామాబాద్ పార్లమెంటు సభ్యులు ధర్మపురి అరవింద్ రథసారథ్యంతో ఇబ్రహీంపట్నం మండలంలో పార్టీని బలోపేతం చేసేందుకు అహర్నిశలు కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు

# మేము సైతం మిత్ర మండలి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం



**సామాజిక తెలంగాణ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో న్యూస్ జూన్ 14**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం మణుగూరు మండలంలో సమితి సింగారం గ్రామ పంచాయతీ రైల్వే గేటు జంగాల గుంపు గ్రామం ప్రాంతానికి చెందినపి.సువర్ణ 10 సంవత్సరాలు ఇంటికాడ ఉయ్యాల ఊగుతుండగా తాడు మెడకు చుట్టుకుని బిగిసుకుపోవడం వలన ఊపిరాడక చనిపోవడం జరిగింది కొంతకాలం క్రిందట తండ్రి కూడా మరణించడం జరిగింది వీరిది అతినిరుపేద కుటుంబం.ఈ విషయం తెలిసి స్పందించిన మేము సైతం మిత్రమండలి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పి .సువర్ణ. కుటుంబ సభ్యులకు 3000/- రూపాయలు దహన సంస్కరాల కోసం అందచెయ్యడం జరిగింది....ఈ కార్యక్రమంలో మేము సైతం మిత్రమండలి చారిటబుల్ ట్రస్ట్ కోశాధికారి రంగా శ్రీనివాసరావు... అంబులెన్స్ డ్రైవర్ ప్రదీప్... ట్రస్ట్ సభ్యులు పి. జగన్ మోహన్... గ్రామ పెద్దలు. తదితరులు పాల్గొన్నారు

## ఎం ఎల్ సి నవీన్ రెడ్డి సహకారంతో సిఎం సహాయనిధి చెక్కు అందజేత



**దోమ మండలం సామాజిక తెలంగాణ జూన్ 14**

దోమ మండల పరిధిలోని మోత్కూర్ గ్రామానికి చెందిన దాదపురం అంజిలమ్మ అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్నారు. ఈమెకు ఎంఎల్ సి నవీన్ రెడ్డి సహకారంతో 14, 500 రూపాయలు సీఎం సహాయనిధి నుంచి పరిగి మాజీ ఎమ్మెల్యే మహేశ్ రెడ్డి ఆదేశానుసారం మంజూరైన చెక్కును మండల మాజీ వైస్ ఎంపీపీ గుర్మిట్కల్ మల్లేశం శనివారం బాధితురాలి భర్త లక్ష్మయ్యకు అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు మల్లేశం, మాజి ఉప సర్పంచ్ కరణం శ్రీకాంత్ రావు, సుధాకర్ రెడ్డి, గుణి గారి ఆంజనేయులు, నందయ్య, శేఖర్, కృష్ణయ్య, నర్సింలు, శేషయ్య, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నీట్ ఫలితాలలో వాగ్దేవి విద్యార్థుల ప్రభంజనం



**మహబూబ్నగర్ జూన్ 14 (సామాజిక తెలంగాణ)**

వాగ్దేవి అద్భుత విజయం నీట్ యూజీ 2025 పరీక్ష ఫలితాలలో జిల్లా కేంద్రంలోని వాగ్దేవి జూనియర్ కళాశాల విద్యార్థులు విజయ దంకా మోగించారని వాగ్దేవి జూనియర్ కళాశాల కరస్పాండెంట్ విజేత వెంకట్ రెడ్డి అన్నారు. శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విజయం సాధించిన విద్యార్థులందరినీ ప్రత్యేకంగా అభినందించారు .వన్ క్లాస్ ప్రత్యేక ప్రోగ్రాం తో ఇన్నోవేటివ్ సైంటిఫిక్ టీచింగ్ అప్రోచ్ తో నాణ్యమైన విద్యను అందించి జాతీయస్థాయిలో మేము సైతం అంటూ విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి సాధారణ విద్యార్థులు సైతం డాక్టర్లుగా మార్చిన ఘనత వాగ్దేవి అని ఇంతటి ఘనవిజయానికి అధ్యాపకుల సమిష్టి కృషి అని మట్టిలో మాణిక్యాలై విద్యార్థులు ఆర్థికంగా వెనుకబడిన కొందరు నిరుపేద విద్యార్థులకు ఉచిత కోచింగ్ ఇస్తూ వారి జీవిత కల అయినా డాక్టర్ కావడాన్ని నిజం చేసిన ఘనత వాగ్దేవి జూనియర్ కళాశాలకు దక్కిందని పేర్కొన్నారు. 85 మంది విద్యార్థులలో 38 పైగా మెడికల్ సీట్లు సాధింపజేసి తల్లిదండ్రుల యొక్క ఆదరాభిమానాలు చూరగొన్న విద్యాసంస్థ వాగ్దేవి జూనియర్ కళాశాల కావడం చాలా సంతోషంగా ఉందని తన ఆనందాన్ని వ్యక్తం చేస్తూ విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఐఐటి నీట్ అకాడమీ ఇన్చార్జ్ పావని రెడ్డి కళాశాల ప్రిన్సిపాల్ గీతాదేవి వైస్ ప్రిన్సిపాల్ జ్యోతి నందన్ రెడ్డి అకాడమీ అడ్వైజర్ యాకూబ్ ఎంసెట్ ఇంచార్జ్ షాకీర్ ఎగ్జామినేషన్ ఇంచార్జ్ చెన్నయ్య మరియు యాజమాన్య సభ్యులు కోట్ల శివకుమార్ ,సతీష్ రెడ్డి నాగేందర్, రాఘవేంద్రరావు మరియు అధ్యాపకులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

## మోడీ ప్రభుత్వ 11 ఏళ్ల పాలన బీజేపీ విజయోత్సవ సమావేశాలు



**సామాజిక తెలంగాన టేక్మా ప్రతినిధి**

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలోని భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ప్రభుత్వం 11 సంవత్సరాల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా టేక్మాల్ మండల కేంద్రంలో బీజేపీ శ్రేణులు సమావేశం నిర్వహించారు ఈ సమావేశం లో ప్రధానంగా మోడీ ప్రభుత్వ విజయాలు, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంపై దృష్టి సారించాలని చెప్పారు .మోడీ ప్రభుత్వం 11 సంవత్సరాల పాలనను ఒక "అమృతకాలం"గా, "సేవా ప్రయాణం"గా ప్రజలకు తెలియజేస్తూ, దేశ అభివృద్ధిలో తమ పాత్రను చాటిచెప్పడానికి బీజేపీ మండల వ్యాప్తంగా ప్రచారం చేయాలని కోరారు.ఆర్థికాభివృద్ధి,సంక్షేమ పథకాలు, దేశభద్రత,మౌలిక సదుపాయాలు,విదేశాంగ విధానం పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. అలాగే, గత 11 సంవత్సరాలలో సాధించిన విజయాలను ప్రజలకు తెలియజేయాలని కోరారు. ప్రతి బూత్ లో 11 మొక్కలు నాటాలని కూడా కొన్ని సమావేశంలో సూచించారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ విజయానికి కార్యకర్తలు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నాయికోటి శామయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్లుపెట రాజు, జిల్లా కౌన్సిల్ మెంబర్ కుమ్మరి సిద్దిరాములు, జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షులు రెడ్యా నాయక్ ,జిల్లా గిరిజన మోర్చా ఉపాధ్యాక్షులు మోహన్, ఉపాధ్యాక్షులు వడ్డె రాములు, మండల అధ్యక్షులు శంకర్, ఉపాధ్యాక్షులు వినోద్ కుమార్, కార్యదర్శి శేఖర్, మాజీ ఉపాధ్యాక్షులు వడ్డె రాములు, పట్లోల్ల అశోక్, శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నా చివరి శ్వాస వరకు నా ప్రజలతోనే ఉంటా





**ఉమ్మడి పాలమూరు జిల్లా ఎమ్మెల్యేలకు కృతజ్ఞతలు తెలిపిన మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి**

**మక్తల్: జూన్ 14: సామాజిక తెలంగాణ న్యూస్:**

నేడు హైదరాబాద్ గాంధీ భవన్ లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్దలు మహేష్ కుమార్ గౌడ్ గారిని మర్యాద పూర్వకంగా కలిసిన తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక డైరీ డెవలప్మెంట్ మత్స్య క్రీడలు & యువజనుల శాఖ మాత్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి అనంతరం మంత్రి మీడియా సమావేశంలో మాట్లాడుతూ మా పెద్దలు మల్లికార్జున ఖర్గే సబ్ తెలంగాణ ఇచ్చిన ప్రదాత తల్లి సోనియమ్మ ఇస్ దేశ్ మే జితిని ఉనికి ఆవాజి ఉనికి ఉత్నీ ఇస్తే దారి అని చెప్పి భారతదేశంలోని వెనుకబడ్డ జాతులను లేపి సంఖ్యాపరంగా మీ వెనకాల మేమున్నామంటూ దారి చూపినటువంటి రాహుల్ గాంధీ వేణుగోపాల్ ప్రియాంక గాంధీ మన రాష్ట్రంలో కూడా కుల గణన చేసిన బీసీ బిడ్డ కాకున్నాగా మీ సంఖ్య ఇది అని చూపించిన వ్యక్తి మన ప్రియతమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మా అధ్యక్షులు సుదీర్ఘకాలం రాజకీయాల్లో తనదంటూ ఒక ముద్ర వేసుకొని బీద బడుగు బలహీన వర్గాలకు దారి చూపిన మహేష్ అన్న మిగతా మంత్రిమండలి అంతా అదే విధంగా మన ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ మేడం అందరూ కూడా ఏ బాధ్యతతో మంత్రిమండలిలో నన్ను తీసుకున్నారో ఆ బాధ్యతను మనసా వాచా కర్మేనా పరిపూర్ణంగా నిర్వహిస్తానని తెలియజేసుకుంటూ ఈ బాధ్యతను నాకు ఇచ్చినటువంటి పార్టీకి ప్రభుత్వానికి ఖచ్చితంగా రాబోయే రోజుల్లో బీసీల ఆలోచన విధానాన్ని బీసీల వెనుకబాటుతనాన్ని కచ్చితంగా సాధ్యమైనంతవరకు ముందుకు తీసుకొచ్చే కార్యక్రమాన్ని బాధ్యతగా తీసుకుంటానని అన్నారు పార్టీ అప్పజెప్పిన ఈ పెద్ద అవకాశాన్ని పూర్తిస్థాయిలో జీవితమంతా ప్రజలతోనే నా చావు కూడా ప్రజల దగ్గర ఉండే విధంగా దారి ఇచ్చారు కాబట్టి అదేవిధంగా మా ఉమ్మడి పాలమూరు జిల్లాలోని అందరూ ఎమ్మెల్యేల కు మరియు నన్ను ఈ స్థానంలో కూర్చున్న కూర్చోబెట్టినటువంటి మక్తల్ నియోజకవర్గ ప్రజలకు నా మనస్ఫూర్తిగా నా హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో మంత్రివర్యులతోపాటు కాంగ్రెస్ పార్టీ మక్తల్ నియోజకవర్గ నాయకులు బికెఆర్ ఫౌండర్ బాలకృష్ణారెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ గౌడ సంఘం అధ్యక్షులు కేశం నాగరాజు గౌడ్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రవి కుమార్ యాదవ్ నర్వ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెన్నయ్య సాగర్ తదితరులు పాల్గొన్నారు

## వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో పెద్దపెల్లి జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం.



**14 జూన్ సామాజిక తెలంగాణ పెద్దపల్లి జిల్లా గోదావరిఖని న్యూస్**

ఈ సమావేశానికి వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు కన్నం మేఘ స్వామి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వికలాంగుల పోరాట సమితి జాతీయ కమిటీ వైస్ చైర్మన్ పెద్దపల్లి జిల్లా ఇన్చార్జి పెద్దపల్లి సత్యనారాయణ పాల్గొని మాట్లాడారు.19- 06- 2025 హైదరాబాదులో మందకృష్ణ మాదిగ గారికి పద్మశ్రీ అవార్డు ప్రభుత్వం ఇచ్చినందున వారిని పెద్ద ఎత్తున సన్మానించడం జరుగుతుంది.అదే సందర్భంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ కార్యవర్గ సమావేశం మరియు భవిష్యత్ కార్యాచరణ పై చర్చ జరుగుతుంది. కావున వికలాంగులు అందరు హాజరు కావాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాం.ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు బైరి సుధాకర్,బొద్దుల సుమన్, ఉప్పులేటి పర్వతాలు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు.సామాజిక ఉద్యమ నమస్కారములతో పెద్ద పెల్లి సత్యనారాయణ VHPS జాతీయ కోర్ కమిటీ వైస్ చైర్మన్

## రెవిన్యూ సదస్సు లో రైతులు సామాన్య ప్రజలు దరఖాస్తు చేసుకోండి

**తహసీల్దార్ అంజిరెడ్డి**




**భువనగిరి,జూన్ 14సామాజిక తెలంగాణ**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా, చేపట్టిన భూభారతి,రెవెన్యూ సదస్సులో రైతులు సామాన్య ప్రజలు దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ అంజిరెడ్డి కోరారు.ఈ సందర్భంగా రెవిన్యూ సదస్సులు జరిగే షెడ్యూల్ ను తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భువనగిరి మండలంలోని వివిధ గ్రామాలలో భూ భారతి రెవిన్యూ,సదస్సులు షెడ్యూల్ 16వ తేదీన,వీరవెల్లి, బస్వాపురం,17వ తేదీన బండ సోమారం,హుస్సే నాబాద్18వ తేదీన అనంతారం,రామచంద్ర పురం,19వ తేదీన రాయగిరి, చీమల కొండూరు,20వ తేదీన భువనగిరి,బొమ్మాయి పల్లి గ్రామాలలో జరుపబడును. కావున ఆయా గ్రామాలలోని రైతులందరూ,తమ భూ సమస్యలపై రెవిన్యూ సదస్సులలో తగిన ఆధారాలతో దరఖాస్తులు సమర్పించవలసినదిగా కోరారు.

## రక్ష స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో అవ్వకు బువ్వ కార్యక్రమం...






**(సామాజిక తెలంగాణ ఆర్మూర్ ప్రతినిధి/ జూన్ 14)**

ఈరోజు రక్ష స్వచ్ఛంద సేవా సంస్థ, ఆర్మూర్ వారి ఆధ్వర్యములో ఆర్మూర్ పట్టణములోని జిరాయత్ నగరులో గల విద్యా హై స్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన "అవ్వకు బువ్వ" కార్యక్రమములో ప్రతి నెలలో భాగంగా పేద వృద్దులకు ఒక్కొక్కరికి 5 కిలోల చొప్పున ఉచితంగా బియ్యం పంపిణి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా దాదాపు 47 మంది పేదవృద్దులకు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీనివాస్ ఖాందేష్ మాట్లాడుతూ అవ్వకు బువ్వ కార్యక్రమం ద్వారా పేద వృద్దులకు తమవంతు సహకారం అందిస్తున్నామని, మానవ సేవయే మాధవ సేవ" అని అన్నారు. రక్షా స్వచ్ఛంధ సేవా సంస్థ తరపున త్వరలో మరిన్ని సేవాకార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రధాన కార్యదర్శి విద్యా ప్రవీణ్ పవార్, ఉపాధ్యక్షులు విద్యా గోపి కృష్ణ పట్వారి, శ్రీకాంత్, కోశాధికారి గౌనె శ్రీధర్, కార్యనిర్వహక కార్యదర్శులు డాక్టర్ బేతు గంగాధర్, ఖాందేష్ సత్యం, తులసి పట్వారి, మీర శ్రావణ్ సభ్యులు రాజు, గోక శరత్, సాయి, మోహన్, మహేష్ కళ్యాణ్, రాజేష్, సంజీవ్, తదితరులు పాల్గొన్నారు .

## రాచర్ల బొప్పాపూర్ గ్రామంలో చౌడాలమ్మ విగ్రహ ప్రతిష్ట



**సామాజిక తెలంగాణ న్యూస్ జూన్ 14 ఎల్లారెడ్డిపేట ప్రతినిధి రాజన్న సిరిసిల్ల జిల్లా///**

ఎల్లారెడ్డిపేట్ మండలం రాచర్ల బొప్పాపూర్ గ్రామంలో శ్రీ సౌడలమ్మ విగ్రహ ప్రతిష్టాపన, కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న రాజన్న సిరిసిల్ల జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తోట ఆగయ్య . సెస్ డైరెక్టర్ మండల అధ్యక్షుడు వరుస కృష్ణ హరి. ఫ్యాక్స్ చైర్మన్ గుండారపు కృష్ణరెడ్డి. బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఇల్లేందుల శ్రీనివాస్ రెడ్డి రామ్ భీమేశ్వర్ యాదవ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ నుండి మురికి కాలువ నీరు రోడ్ల పైకి రావడంతో ఇబ్బంది పడుతూన్న ప్రజలు

-పట్టణంలో పారిశుధ్యం ను మెరుగు పరచాలి
-సిపిఎం ఆధ్వర్యంలో డ్రైనేజీలను పరిశీలించిన నాయకులు



**మిర్యాలగూడ ప్రతినిధి// జూన్ 14:(సామాజిక తెలంగాణ):-**
ప్రధాన మురికి కాలువ డ్రైనేజీ నిండి మురికి నీరు రోడ్లపై వచ్చి ప్రజలకు ఇబ్బందులు పెడుతుందని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం స్థానిక అంబేద్కర్ చౌరస్తా రోడ్లపై పారుతున్న డ్రైనేజీ నీరు, పొంగి పొర్లుతున్న డ్రైనేజీని సిపిఎం ఆధ్వర్యంలో పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ బస్టాండ్ లో ఉన్న మరుగుదొడ్ల నీరు ప్రధాన డ్రైనేజీ ద్వారా ప్రధాన మురికి కాలువలో కలిపారని డ్రైనేజీ నిండిపోవడంతో మురికి నీరు రోడ్లపైకి వచ్చి చేరుతుందన్నారు. గత వారం రోజులుగా రోడ్లపై మురికి నీరు ప్రవహిస్తున్న మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. అంబేద్కర్ చౌరస్తా కొబ్బరి బొండాల షాపు వద్ద నుండి మురికి నీరు రోడ్డు వెంట శరత్ బాబు హాస్పిటల్ వరకు వెళు తుందని రోడ్డుపై రోడ్డు కిరువైపులా మురికి కాలువల దర్శనమిస్తున్నాయని ఆరోపించారు. అటుగా వచ్చి వెళ్లే పాదాచారులు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. వాహనాలు వచ్చి వెళ్లే సమయంలో మురికి నీరు పాదాచారులపై పడుతుందని తెలిపారు. వారం రోజులుగా మురికి నీరు రోడ్డుపై ప్రవహిస్తున్న మున్సిపల్ అధికారులు పట్టించుకోవడంలేదని ఆరోపించారు మున్సిపల్ అధికారుల పరిధిలో పై పట్టణ ప్రజల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్టు తెలిపారు. తక్షణమే మున్సిపల్ అధికారులు స్పందించి రోడ్డుపై ప్రవహిస్తున్న మురికి నీరును అరికట్టి డ్రైనేజీని శుభ్రపరిచి రోడ్లపై నీరు ప్రవహించకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో ప్రజలను సమీకరించి ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం టూ టౌన్ కార్యదర్శి భావండ్ల పాండు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రవి నాయక్, రేమిడాల పరుశురాములు, అయూబ్, హమాలి వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు తిరుపతి రామ్మూర్తి, సీనియర్ నాయకులు సత్యనారాయణ రావు, నాయకులు తేలు కుంట్ల పాపిరెడ్డి, రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## బస్ సౌకర్యాలు కల్పించాలని నారాయణపేట జిల్లా (డి యం) కు వినతి



**మక్తల్ :జూన్ 14 :సామాజిక తెలంగాణ న్యూస్:**
మక్తల్ నియోజకవర్గం లోనిబిజ్వార్ నుంచి మక్తల్ కు మరియు ధన్వాడ కు రోజు చాలా మంది ప్రయాణికులు మరియు విద్యార్థులు పాఠశాల,కళాశాలకు వెళ్లుచున్నారు కావున బస్ సౌకర్యాలు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని జల సాధన సమితి జిల్లా కో కన్వీనర్ హెచ్.నర్సింహా నారాయణపేట డిపో మేనేజర్ లావణ్య గారికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజ్వార్ - మక్తల్ కు బిజ్వార్,పులిమామిడి, జక్లేర్ మీదుగా మరియు బిజ్వార్ - ధన్వాడ కు బిజ్వార్, పాతపల్లి,కొత్తపల్లి గేట్ మీదుగా బస్ సౌకర్యాలు కల్పించాలని కోరారు.

## జిల్లా అభివృద్ధిలో కలెక్టర్ మను చౌదరి పాత్ర మరువలేనిది

-మల్కాజ్ గిరి కి బదిలీపై వెళ్తున్న ఆయనకు ఘనంగా వీడ్కోలు పలికిన కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ...



**(సామాజిక తెలంగాణ సిద్దిపేట బ్యూరో... లింగాల బాబు)**
ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేర వేయడం లో ముఖ్య పాత్రను పోషిస్తూ, జిల్లా అభివృద్ధి లో కలెక్టర్ మను చౌదరి పాత్ర మరువలేనిదని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పూజలు హరికృష్ణ అన్నారు. శనివారం సిద్దిపేట నుండి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కు బదిలీ పై వెళ్తున్న జిల్లా కలెక్టర్ మను చౌదరిని ఆయన శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పథకాలను కలెక్టర్ అందరికీ చేరువయ్యేలా గ్రామస్థాయి నుండి ఎప్పటికప్పుడు అధికారులను అలర్ట్ చేస్తూ విధులు నిర్వహించాలని కొనియాడారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ సీనియర్ రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకులు బొమ్మల యాదగిరి, రాష్ట్ర మైనారిటీ సెల్ నాయకులు కలీముద్దీన్ అహ్మద్, డిసిసి మహిళా అధ్యక్షురాలు ముద్దం లక్ష్మీ,కాంగ్రెస్ సీనియర్ నాయకులు, డీసీసీ కార్యదర్శి షాబుద్దీన్,మేరుగు రాజు,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాహబ్, వర్కింగ్ ప్రెసిడెంట్ రషద్,అతిఫ్,కవిత,సన, రజని,తదితరులు పాల్గొన్నారు..

## ముఖ్యమంత్రి సహాయనిది చెక్కును అందజేసిన

పరిగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ పట్లొళ్ల ప్రభాకర్ రెడ్డి



**సామాజిక తెలంగాణ దోమ మండలం జూన్ 14**
దోమ మండల పరిధిలోని గుండాల్ తండాకి చెందిన దేవమ్మకి పరిగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ పట్లోల ప్రభాకర్ రెడ్డి చేతుల మీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును గౌరవ ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి కృషితో అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతు పేదలకు ఎలాంటి కష్టం వచ్చిన ఆదుకుంటానని తన వంతు సహాయం చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్యా నాయక్ ఈట్యా నాయక్, పుట్టి పెంటప్ప, కురువ బీరప్ప పాల్గొనడం జరిగింది

## పేద ప్రజల అభివృద్దే తన ధ్యేయం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

ముగ్గుపోసి ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించిన మాజీ కౌన్సిలర్





**భువనగిరి,జూన్14సామాజిక తెలంగాణ**
పట్టణంలోని 30వ వార్డు పహాడీనగర్లో ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనును కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన మాజీ కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,ఎండీ లయిక్ అహ్మద్,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,పేద వాడి కల సాకారం చేసిన కుంభ అనిల్ కుమార్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.మొట్ట మొదటి సారిగా వార్డులో ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయిందని, అన్నారు. అదేవిధంగా భువనగిరి నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి అని అన్నారు. అలాగే లబ్ధిదారులు మాట్లాడుతూ టిఆర్ఎస్ హయాంలో ఇంతవరకు మాకు డబల్ బెడ్ రూమ్ ఖాళీ ఇల్లు కాని రుణాలు కాని మంజూరు కాలేదని ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎమ్మెల్యే కుమ్మమనీల్ కుమార్ రెడ్డి సహకారంతో అన్ని పథకాలు వస్తున్నాయని వారికి కృతజ్ఞతగా ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఆఫీసర్ శ్రీకాంత్,శేక్ గౌస్ లబ్దిదా రులు మన్సూర్,అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఇంచార్జీ మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామి

ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు...







**(సామాజిక తెలంగాణ సిద్దిపేట బ్యూరో... లింగాల బాబు)**
జిల్లా నూతన ఇంచార్జీ మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామి నియోజకవర్గ ఇంచార్జీ పూజల హరికృష్ణ నాయకత్వం లో సిద్దిపేట పట్టణం రంగాధం పల్లి చౌరస్తా వద్ద పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు...ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రిగా నియమితులై మొదటి సారి సిద్దిపేట కి విచ్చేసిన కార్మిక శాఖా మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి స్థానిక రంగదంపల్లి అమర వీరుల స్థూపం వద్ద అమరవీరులకు నివాళులు అర్పించారు. నియోజకవర్గ ఇంచార్జీ పూజల హరికృష్ణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేసే, కార్యకర్తల కష్టాల్లో అనునిత్యం తోడు ఉండే నాయకుడు, దళిత జాతికి వన్నె తెచ్చిన వివేక్ లాంటి నాయకున్ని జిల్లా ఇంచార్జీ మంత్రి గా నియమించిన ముఖ్యమంత్రి వర్యులు శ్రీ రేవంత్ రెడ్డి ధన్యవాదాలు తెలియజేయడమైనది ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నేడు ప్రపంచ రక్త దాతల దినోత్సవం

- మన రక్తదానం మరొకరికి ప్రాణదానం.
- నువ్విచ్చే రక్తం మరొకరికి జీవితం.
- ఒకరికి దానం మరొకరికి ప్రాణం.
- రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి.







**(లింగాల బాబు సామాజిక తెలంగాణ సిద్దిపేట బ్యూరో)**
రక్తదానం చేయడం ద్వారా ఒక ప్రాణాన్ని కాపాడినవారవుతారు. మీ రక్త దానం మరొకరి ప్రాణదానం వారి జీవితంలో సరికొత్త ఆశను చిగురింపజేస్తుంది.
సాటి మనిషి ప్రాణాలు కాపాడటంలో రక్తదానానికి మించిన దానం లేదు రక్తదానం చేసి ప్రాణదాతలు కండి అని "ప్రపంచ రక్తదాతల దినోత్సవం" పురస్కరించుకుని లింగాల బాబు సామాజిక తెలంగాణ సిద్దిపేట బ్యూరో పిలుపునిచ్చారు. సాటి మనిషి ప్రాణాలు కాపాడుతున్న రక్తదాతలందరికీ ఈ సందర్భంగా రామవరం మాజీ ఎంపీటీసీ లింగాల శ్రీనివాస్ పాదాభివందనాలు తెలియజేశారు.

## టియుడబ్ల్యూజే (ఐజేయు ) జిల్లా అధ్యక్షుడిగా వంశీ



**14 జూన్ సామాజిక తెలంగాణ పెద్దపల్లి జిల్లా గోదావరిఖని న్యూస్**
జర్నలిస్టుల సంఘం టియు డబ్ల్యూజె ( ఐజేయు )పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడిగా మల్లవర్జుల వంశీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ సందర్భంగా గోదావరిఖని ప్రాంతంలోని పలువురు పాత్రికేయులు రాజకీయ నాయకులు అధికారులు మిత్రులు శుభాకాంక్షలు తెలియజేసినారు

## రక్తం దానం చేసిన ఎస్ఎఫ్ఐ వికారాబాద్ జిల్లా నాయకులు

మనమిచ్చే రక్తం వేరొకరికి జీవితం-
వికారాబాద్ జిల్లా ఎస్ఎఫ్ఐ ఉపాధ్యక్షుడు తేజ



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి సామాజిక తెలంగాణ జూన్ 14 :**
ప్రపంచ రక్త దాన దినోత్సవం సందర్భంగా చైతన్య పాఠశాలలో ఏర్పాటు చేసిన రక్తదానం శిబిరం లో పాల్గొని రక్తం దానం చేసిన ఎస్ఎఫ్ఐ వికారాబాద్ నాయకులు అభిషేక్ రాజు, అనంతరం ఆయన మాట్లాడుతూ, ఇప్పుడున్న పరిస్తులలో అన్ని దానాల కన్నా రక్త దానం చాలా గొప్పది మీరు చేసిన రక్త దానం ఇనొక్కరి జీవితం ,ఇప్పుడున్న పరిస్థితులలో కులం మతం చూడనిది రక్తం ఒక్కటే కాబట్టి విద్యార్థులు, నాయకులు, ప్రతి ఒక్కరు ఎలాంటి అపోహలు పెట్టు కాకుండా రక్త దానం చేయ్యాలని ఎస్ఎఫ్ఐ, భారత విద్యార్థి ఫెడరేషన్ పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ, వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు రాజు, ఉపాధ్యక్షుడు తేజ, అభిషేక్,రెహాన్ ,సిద్దు ,రవి ,ఫైజల్ ,మున్నా తదితర నాయకులు పాల్గొన్నారు.

సామాజిక తెలంగాణ
జూన్ 15,ఆదివారం 2025

## మహిళ ప్రాణాలు కాపాడిన విజయపురి టౌన్ పోలీస్



**నాగార్జునసాగర్ జూన్ 14 సామాజిక తెలంగాణ**
హైదరాబా కెపిహెచ్బి కి చెందిన జస్విత, వయస్సు( 28 సం.)భర్త ,అత్తమామల వరకట్న వేధింపులు తట్టుకోలేక ఆత్మహత్య చేసుకుని చనిపోదామని నిర్ణయించుకొని తన యొక్క కారులో ఒంటరిగా ఇంట్లో నుంచి బయలుదేరి మధ్యాహ్నం నాగార్జునసాగర్ చేరుకొని తనతో పాటు తెచ్చుకున్న పాయిజన్ తాగి చివరి నిమిషంలో తన పేరెంట్స్ కి ఫోన్ చేసి, అపస్మారగతిలో కారులో పడిపోయి ఉండగా, తన తండ్రి కెపిహెచ్బి పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వగా వారు విజయపురి పోలీస్ ను అలెర్ట్ చేయగా వెంటనే ఎస్సై సంపత్, సిబ్బంది సాంకేతిక సహాయంతో తను పడిపోయి ఉన్న స్థలాన్ని గుర్తించి వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించడం జరిగింది. అనంతరం ఆమె తల్లిదండ్రులు సాగర్ చేరుకొని తదుపరి చికిత్స నిమిత్తం తనను హైదరాబాద్ తీసుకొని వెళ్లడం జరిగింది. సకాలంలో స్పందించి తన కూతురు ప్రాణాలు కాపాడిన విజయపురి టౌన్ పోలీస్ వారికి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

## బిజెపిలో చేరిన దామస్తాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు



**వికారాబాద్ జిల్లా పద్ధతి సామాజిక తెలంగాణ జూన్ 14:**
వికారాబాద్ జిల్లా మర్పల్లి మండలం దామస్తాపూర్ గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల అధ్యక్షుడు రామేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నుంచి బిజెపి లో చేరారు. వారిని పార్టీలోకి ఆహ్వానించిన పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి , వికారాబాద్ జిల్లా బిజెపి అధ్యక్షులు కొప్పుల రాజశేఖర్ రెడ్డి, కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అమలు కానీ హామీలు ఇచ్చి గద్దెనెక్కిందని ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఎదుర్కొంటున్న పార్టీ కాంగ్రెస్ అని రాజీవ్ యువ వికాసం పేరుతో యువతను, నిరుద్యోగులను మోసం చేస్తుందని, రైతు రుణమాఫీ పూర్తి చేయకుండానే రైతాంగాన్ని నీరుగార్చిన ప్రభుత్వం కాంగ్రెస్ అని ఎద్దేవా చేశారు. మహిళలకు 2000 లు అందిస్తామని అమలు చేయకుండ మహిళలను మోసం చేసిందని, కళ్యాణ లక్ష్మి తులం బంగారం ఇవ్వడం లేదని, స్థానిక ఎన్నికలు నిర్వహించకుండా గ్రామాల్లో పరిపాలన గాలికి వదిలేసారని విమర్శించారు. రాబోవు రోజులో భారతీయ జనతా పార్టీ వైపై తెలంగాణ ప్రజనికమంతా చూస్తున్నారని అన్నారు. బిజెపిలో చేరిన వారిలో గోవర్ధన్ రెడ్డి, విశాల్ రెడ్డి, అరవింద్ రెడ్డి, కృష్ణారెడ్డి, జితేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు. ఈకార్యక్రమంలో బిజెపి నాయకులు శాంతుకుమార్ యాదవ్, గోవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందచేసిన

### సమాజ సేవకులు భాస్కర్ గౌడ్



**సామాజిక తెలంగాణ దోమ మండలం జూన్ 14:**
పరిగి నియోజకవర్గం దోమ మండల పరిధిలోని అయినాపూర్ గ్రామంలో ఎర్ర బుగ్గమ్మ అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న గ్రామ సమాజ సేవకులు ఈడిగి ఆశన్న గౌడ్ మృతురాలి కుటుంబ సభ్యులను పరమార్శించి అంత్యక్రియల నిమిత్తం 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో నల్ల సాయిలు, గుడ్ల రాములు, నర్సపోల్ల అంజిలయ్య, మేకల సాయిలు, పొట్ట అంజిలయ్య, పొట్ట బస్వంతయ్య, ఏర్పుల వెంకటయ్య, పొట్ట కిష్టయ్య, సంగిని అనంతయ్య, పరంగళ్ళ శ్రీనివాస్, దానిగళ్ళ బాబు, బొందేలి కిసాన్ సాబ్, శేషమొల్ల నర్సింహులు, నరసింహులు, ఎర్ర భీమయ్య, పొట్ట ఇసువయ్య, పొట్ట రాములు, కుటుంబ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులను తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదే.



**నేటి బాలలే రేపటి పౌరులు.**
**శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి.**

**మహేశ్వరం, జూన్ 14, సామాజిక తెలంగాణ న్యూస్ ప్రతినిధి:**
విద్యార్థులను తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదేనని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. శనివారం తుక్కుగూడలో జరిగిన స్లోక ఇంటర్నేషనల్ స్కూల్ ప్రారంభోత్సవంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు, నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేఎల్ఆర్, శ్లోక ఇంటర్నేషనల్ విద్యాసంస్థల చైర్మన్ బిట్ల శ్రీనివాస్ రెడ్డి తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాణ్యమైన విద్యను అందించి ప్రతిభావంతులైన విద్యార్థులను తీర్చిదిద్దాలని ఆయన సూచించారు. యువతకు మంచి భవిష్యత్తు కావాలంటే నాణ్యమైన విద్యను




అందించాలని అన్నారు. విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా విద్యాభ్యాసం చేయాలని ఆయన పేర్కొన్నారు. శ్లోక యాజమాన్యం విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్ది మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చుకోవాలని ఆయన కోరారు. విద్యార్థులు ఒక లక్ష సాధన తో విద్యను అభ్యసించాలని ఆయన తెలిపారు. స్కూలు యాజమాన్యం ఒక సామాజిక దృక్పథంతో విద్యను అందించాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం బిజెపి ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్, దేప భాస్కర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సభావత్ కృష్ణ నాయక్, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ బరిగల హేమలత రాజు గౌడ్, మాజీ వైస్ చైర్మన్ భవాని వెంకట్ రెడ్డి, మురళీధర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు జపాల భావన సుధాకర్, శివకుమార్ గౌడ్, రాజమోని రాజు పాల్గొన్నారు.

# మాకు అండగా అక్కా ఉంది మీకు దిక్కు ఎవరు ఉన్నారు

**-అశోక్ / సూర్య అండ దండలతో చెలరేగిపోతున్న చెరుకూరి. జగదీష్**
**-బహుజన బిడ్డల/ దళిత బిడ్డల రక్షణకై పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తాం ..**
**-బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు తడికల శివకుమార్ ..**



**సామాజిక తెలంగాణ దినపత్రిక // నూగురు వెంకటాపురం ( జూన్ 14 )**
ములుగు జిల్లా పరిధిలోగల వెంకటాపురం, వాజేడు మండలాలలో గల బహుజన బిడ్డలను ఇక్కడ ఇసుక వ్యాపారం నిర్వహిస్తున్న రేసింగ్ కాంట్రాక్టర్లు మోసం చేస్తే ఊరుకోమని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు తడికల శివకుమార్ అన్నారు. శనివారం వెంకటాపురం మండల పరిధిలో గల ఆలుబాక గ్రామంలో గల రామన్నగూడెం ఇసుక సొసైటీనీ హస్తగతం చేసుకొని వ్యాపారం నడిపిస్తూ ఆలుబాక గ్రామ నివాసి అయిన బొల్లె సతీష్ కు జరిగిన అన్యాయంపై బహుజన్ సమాజ్ పార్టీ వెంకటాపురం మండల కమిటీతో కలిసి సతీష్ సాగుభూమి వద్దకు వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ గిరిజనుల అభివృద్ధి కొరకై నిర్వహించే గిరిజన సొసైటీ ద్వారా ఇసుక వ్యాపారం ఆధిపత్య కులాల చేతికి ఎలా వెళ్తుందని, ఈ ప్రాంతంలో వారికి హక్కులు ఎవరు ఇచ్చారని ప్రశ్నిస్తూ ఎద్దేవ చేశారు. రామచంద్ర పురం గ్రామానికి చెందిన చెరుకూరి జగదీష్ అను వ్యక్తి బహుజన బిడ్డ అయిన బొల్లె సతీష్ వద్దగల ఎకరం భూమిని ఇసుక స్టాక్ పాయింట్ కొరకు తీసుకొని సంబంధిత భూమి పత్రాలు తీసుకొని




ఆ భూమిలో ఇసుకతో నింపిన అనంతరం సదరు ఆసామి డబ్బులు అడుగుతే ఎదురు తిరగటం సరికాదన్నారు. సతీష్ కు గల భూమి మూడు సంవత్సరాల వరకు సాగుకు పనికి రాదని ఆవేదన వ్యక్తం చేశారు. ఒప్పందం ప్రకారం తనకు రావలసిన డబ్బులు అడిగితే అధికార పార్టీలో గల పెద్దల పేర్లు చెబుతూ నువ్వు ఏమి చేసుకుంటావో చేసుకోమనటం ఆధిపత్య అధికార మదంతో కూడిన చర్యగా ఆయన పరిగణించారు. వెంటనే సతీష్ పొలంలో పోసిన ఇసుకను ఖాళీ చేసి ఆ భూమిని ఆసామికి అప్పగించాలని అన్నారు. ఒప్పందం ప్రకారం తనకు రావలసిన డబ్బులు అడిగితే తెలంగాణ మంత్రి ఆయన సీతక్క, ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్, సీతక్క కుమారుడు ధనసరి సూర్య పేరును వాడుతూ బహుజనులను మోసం చేయడం సరికాదని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవేళ ప్రభుత్వ పెద్దలే ఇటువంటి చర్యలకు కారకులైతే బహుజన్ సమాజ్ పార్టీ చూస్తూ ఊరుకోదని, కచ్చితంగా బాధితుల తరపున ప్రజలను ఏకం చేసి పోరాటాలు చేస్తాము అని హెచ్చరించారు. అనంతరం తన పార్టీ కార్యకర్తలతో కలిసి జరిగిన అన్యాయంపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం నియోజకవర్గం అధ్యక్షులు కుమ్మరి రాంబాబు, వెంకటాపురం మండల అధ్యక్షులు సొల్లేటి గణేష్ చారి, భద్రాచలం నియోజకవర్గం సోషల్ మీడియా ప్రతినిధి జనగం కేశవరావు, వెంకటాపురం మండల ఉపాధ్యక్షులు కుమ్మరి చంద్ర ప్రసాద్, కార్యవర్గ సభ్యులు నేత్రానందు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కమలా నెహ్రూ ఆసుపత్రిలో రక్తదాన శిబిరం

**నాగార్జునసాగర్ జూన్ 14 సామాజిక తెలంగాణ**
ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా నాగార్జునసాగర్ హిల్ కాలనికమాలనెహ్రు ఏరియా వైద్యశాలలో రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ శిబిరం నందు 22 మంది రక్తదానం చేసారు. రక్తదానం చేసిన వారికిమహరాజుల సేవా సంఘం సభ్యులుబద్రి, పుల్లరావు, నకులరావు, రాందాస్లుఅరటి పండ్లు,ఉడికించిన గుడ్లు, బిస్కెట్లు, ఫ్రూటిపంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మహరాజుల సేవా సంఘం అధ్యక్షుడు బద్రి మాట్లాడుతూ సాటి మనిషికి అందించే సాయం ఎద్దైనా




గొప్పదే అదే ఓ నిండు ప్రాణాన్ని కాపాడే సాయమైతే దాని విలువ మరింత పెరుగుతుంది, రక్తదానం అవయవదానం మాత్రమే తోటిమానవులను (రోగులకు) నూతన జీవితాన్ని ఇచ్చే శక్తి దీనికి ఉన్నదని అన్నారు. ఇలాంటి దానాల వల్ల మాత్రమే సాధ్యం అవుతుందని ఇప్పుడు కూడా అత్యవసర పరిస్థితులలో రక్తం అందక ప్రాణాలు పోతున్నాయి అనివీటి మీద యువత ఎక్కువ దృష్టి పెట్టాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సి ఎం ఓ హరికృష్ణ, డాక్టర్ పృథ్వి నర్సింగ్ సూపరిటెన్డెంట్పలీనా ,పద్మావతి, రక్త నిల్వ కేంద్రం సిబ్బంది, వీరబాబు,రాజు, దుర్గయ్య సరిత, లీనా ప్రియ, మధునవనీత పాల్గొన్నారు.

# కక్షిదారులు స్నేహ పూర్వకమైన వాతావరణంలో జీవించాలి





-లోక్ అదాలత్ ద్వారా ఎన్నో కేసులు కొట్టివేత

-రాజీ మార్గమే రాజ మార్గం

-జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ,ప్రధాన న్యాయ మూర్తి జయరాజు

-జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి జడ్జ్ మాధవిలత





**భువనగిరి,జూన్ 14సామాజిక తెలంగాణ**

శనివారం అనగా 14వ తేది రోజున జాతీయ లోక్ అదాలత్ ను యాదాద్రి,భువనగిరి జిల్లా వ్యాప్తంగా అన్ని కోర్టుల ఆవరణలలో ఉదయం 10.30 గం.ల నుండి సాయంత్రం వరకు నిర్వహించబడింది. ఈ జాతీయ లోక్ అదాలత్ ను భువనగిరిలోని జిల్లా కోర్టు ప్రాంగణములో, జిల్లా ప్రధాన న్యాయమూర్తి, అధ్యక్షులు, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ శ్రీ ఎ.జయరాజు కేసుల పరిష్కారముతో ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో వైవాహిక వివాదాన్ని సామరస్యంతో పరిష్కరించుకొని ఒక్కటైన దంపతులను అభినందించారు మరియు కోర్టు, ఆవరణలో హెల్ప్ డెస్క్ లను ఏర్పాటుచేసి తమ కేసులను పరిష్కరించుకోవటానికి వచ్చిన కక్షిదారులకు తగిన సూచనలు, సలహాలుఇవ్వటానికి న్యాయ సహాయ న్యాయవాదులను మరియు సిబ్బందిని ఏర్పాటుచే యడమైనదని తెలిపి లోక్ అదాలత్ ద్వారా చిన్న తగాదాలను రాజీ చేసుకొని స్నేహపూర్వక వాతావరణ ములో ఉండటమే కాకుండా సివిల్ కేసులను కూడా పరిష్కరించుకొని తమ కుటుంబ శ్రేయస్సుకు,ఆర్థిక ప్రగతికి తోడ్పడాలని,రాజీయే రాజ మార్గమని, జిల్లా మొత్తంగా 8 లోక్ అదాలత్ బెంచీలను ఏర్పాటుచే యదమైనదని,కేసుల పరిష్కారానికి జిల్లాలోని అందరూ న్యాయమూర్తులు, న్యాయవాదులు,పోలీసు యంత్రాంగం ఎంతో కృషి చేశారని తెలిపారు. కార్యాక్రమం లో కార్యదర్శి, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ వి.మాధవిలత,మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి పి.ముక్తిదా,ప్రధాన సీనియర్ సివిల్ జడ్జ్ ఎం. ఉషశ్రీ, అదనపు సీనియర్ సివిల్ జడ్జ్ ఎన్.శ్యామ్ సుందర్, ప్రధాన జూనియర్ సివిల్ జడ్జ్ జి.స్వాతి,ప్రభుత్వ న్యాయవాదులు,ఎ పి పి ఒలు సౌజన్య, చంద్రశేఖర్,న్యాయ సహాయ న్యాయవాదులు ఎస్.జయపాల్, ఎన్. శంకర్ కక్షిదారులు,పోలీసు యంత్రాంగం,కోర్టుల సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా జయరాజు మాధవిలత ఇతర జడ్జ్ లు మాట్లాడుతూ ఈ జాతీయ లోక్ అదాలత్ లో జిల్లా వ్యాప్తంగా 2516 క్రిమినల్ కేసులు,7 సివిల్ కేసులు,ప్రి లిటిగేషన్ కేసులు టెలిఫోన్ ఋణ బకాయల కేసులు,ఎస్.బి.ఐ. 94 కేసులను,ట్రాఫిక్ చలాన కేసులు,6794 మొత్తం 9411 పరిష్కరించబడ్డాయని తెలిపారు.అదే విధంగా చిన్న చిన్న వాటికి కేసులు పెట్టుకోవడం పోలీస్ స్టేషన్ చుట్టూ కోర్టుల చుట్టూ తిరగడం మానుకోకాలనీ పెద్ద మనుషుల సమక్షంలో కేసులను పరిష్కారం చేసుకోవాలని అన్నారు. అలాగే కొన్ని కేసుల విషయం లో రాజీ చేసుకోవడమే సరైన మార్గామని అన్నారు. కక్షలు పెంచుకోవడం వల్ల జీవితాలు నాశనమువుతాయి తప్ప ఏం సాధించలేరని అన్నారు. లోక్ అదాలత్ ను వినియోగించుకొని తమ సమస్యలు పరిష్కారం చేసుకోవాలని కక్షిదారులకు సూచించారు.ఈ లోక్ అదాలత్ లో మహిళ పోలీస్ స్టేషన్, టౌన్ పోలీస్ స్టేషన్,రూరల్ పోలీస్ స్టేషన్ మరియు ఇతర పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న కేసులను పరిష్కారం చేశామని తెలిపారు.

# గాంధీ విగ్రహాన్ని ధ్వంసం చేసిన గుర్తు తెలియని దుండగులు

దోషులను కఠినంగా శిక్షించాలని గ్రామ యువకులు డిమాండ్





**గోపాల్ పేట్ సామాజిక తెలంగాణ జూన్ (14):**

మండల పరిధిలోని పోలికెపాడు గ్రామంలో ని మహాత్మా గాంధీ విగ్రహాన్ని కొందరు గుర్తుతెలియని దుండగులు ధ్వంసం చేశారు గాంధీ విగ్రహాన్ని శనివారం గ్రామ యువకులు పరిశీలించి భారతదేశ జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహాన్ని ధ్వంసం చెయ్యడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. గాంధీ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిపై వెంటనే పోలీసులు ప్రభుత్వపరంగా కఠినంగా కఠిన చర్యలు తీసుకోవాలని యువకులు డిమాండ్ చేశారు.అయితే ఈ చర్యకు పాల్పడిన వారు ఎవరో ఇంకా తెలియాల్సి ఉంది. మహాత్మా గాంధీ విగ్రహాన్ని పరిశీలించిన వారిలో మాజీ ఉపసర్పంచ్ మునీంద్ర, గ్రామ యువకులు గద్దె రాములు, చంద్రయ్య, లింగం బుచ్చయ్య, కృష్ణయ్య తదితరులు

## పిడుగు పడి సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుడు కుంజా జగన్ మృతి ఐ ఎఫ్ టి యు నాయకుల సంతాపం

ప్రభుత్వం స్పందించి కుటుంబాన్ని ఆదుకోవాలని వినతి



**సామాజిక తెలంగాణ భద్రాద్రి కొత్తగూడెంజిల్లా బ్యూరో న్యూస్ జూన్ 14**

. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం మణుగూరు మండలంలోని శనివారం సాయంత్రం రేవుల గండి సమీపంలో పిడుగు పడి చనిపోయిన సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుడు రేగుల గండి నివాసి మూలవాసి కుంజా జగన్ (40) మృతి పట్ల ఐ ఎఫ్ టి యు నాయకులు యస్ డి నా సర్ పాషా, అంగోత్ మంగీలాల్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కూనవరం అడ్డాలో పారిశుద్ధ్య కార్మికుడిగా పనిచేస్తున్న జగన్ శనివారం నాడు విధులు ముగించుకుని తన వ్యవసాయ భూమిలోకి వెళ్తున్న సమయంలో సాయంత్రం సమయంలో పిడుగు పడి చనిపోవడం అత్యంత బాధాకర సంఘటనగా వారు అభివర్ణించారు. ఆయనకు భార్య నలుగురు పిల్లలు ఉన్నారని జగన్ మృతితో వాళ్ళందరూ దిక్కులేని వారయ్యారని విచారం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా జగన్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేయడంతో పాటు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు అలాగే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి జగన్ కుటుంబాన్ని ఆదుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మిడిదొడ్ల నాగేశ్వరరావు, నల్లా రమేష్, బత్తుల లక్ష్మణ్ , రాంబాబు వెంకన్న, ఆదిలక్ష్మి, రుక్మిణి, అనసూర్య, వెంకటలక్ష్మి ,కంది లక్ష్మి ,కొమరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ మండల మహాసభ కరపత్రాలు ఆవిష్కరించిన సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి వెంకటేశ్వర్లు

**మిర్యాలగూడ ప్రతినిధి// జూన్ 14:(సామాజిక తెలంగాణ):-**



మిర్యాలగూడ నియోజకవర్గం లోని దామచర్ల మండల కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఎనిమిదవ మండల మహాసభ కరపత్రాన్ని ఈరోజు విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటేశ్వర్లు దామచర్ల మండల పార్టీ కార్యదర్శి ధీరావత్ లింగ నాయక్ వారు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ వంద సంవత్సరాల నుండి పేద ప్రజల సమస్యల పరిష్కారం కొరకు అనేక ప్రజా పోరాటాలు నిర్వహిస్తూ ముందుకు సాగుతున్నది ఈ 100 సంవత్సరాల శత జయంతి ఉత్సవాలను సంవత్సరం పొడుగునా జరుపుకుంటూ 100 సంవత్సరాలలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ చేసిన పోరాటాలను ప్రజలకు వివరించుకుంటూ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు కేంద్ర ప్రభుత్వం మూడవసారి అధికారులకు వచ్చిన తర్వాత నిత్యావసర వస్తువుల ధరలు అరికట్టడంలో ఘోరంగా విఫలమైందని వారన్నారు పేద ప్రజల సమస్యలు విస్మరించి రైతు వ్యతిరేక చట్టాలను కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకొని వచ్చి కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా పనిచేసే ప్రయత్నాలు కొనసాగిస్తున్నాయి ఈ వ్యతిరేక చట్టాల మీద రైతులకు కార్మికులను సమీకరణ చేసి సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ప్రజా పోరాటాలు చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని వారన్నారు దామరచర్ల మండలంలో అనేక సమస్యలు పెండింగ్లో ఉన్నాయి. వాటన్నిటిని యుద్ధ ప్రాతిపతకమైన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్కరించాలని వారి డిమాండ్ చేసినారు ప్రభుత్వ భూములు కబ్జాలో ఉన్న రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు ఇవ్వాలని స్థానిక ఫ్యాక్టరీలలో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని దామరచర్ల మండల కేంద్రంలో సర్వీస్ రోడ్డు ఏర్పాటు చేయాలని థర్మల్ ప్లాంట్ ద్వారా వచ్చే కాలుష్యాన్ని నివారించాలి రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన అన్ని హామీలను అమలు చేయాలని రైతు రుణమాఫీ పూర్తి స్థాయిలో అమలు చేయాలని ఖరీఫ్ కు రబీకి రైతుబంధు ఇవ్వాలని ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం స్థలాలు కొనుగోలు చేసి ఇవ్వాలని స్థలం ఉన్న వారికి అర్హులైనకు వారికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని వారు డిమాండ్ చేసినారు ఈ అంశాలన్నిటిమీద భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఎనిమిదో వా మండల.మహాసభలు చర్చించి భవిష్యత్తు కార్యక్రమాన్ని రూపొందించుకొని ప్రజలను కలుపుకొని ప్రజా పోరాటాలు చేస్తామని వారన్నారు ఈ కరపత్రం విడుదల చేసిన వారిలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి ధనావత్ శాంతి మండల సమితి సభ్యులు పోలేపల్లి ఉదయ్ పేరుపొంగు లక్ష్మయ్య వెంకటయ్య మల్లయ్య తదితరులు పాల్గొన్నారు

# ఆపదలో ఆపద్బాంధవుడు



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి సామాజిక తెలంగాణ జూన్ 14:**

వికారాబాద్ మున్సిపల్ లోని ఇంద్రనగర్ కాలనీ కి చేసిందిన మల్లమ్మ కుమారుడు దుర్గ ప్రసాద్ అనారోగ్యంతో హాస్పిటల్ లో చేరడం జరిగింది. నిరుపేద కుటుంబానికి చెందిన దుర్గాప్రసాద్ కు చికిత్స నిమిత్తం ఆపదలో ఉన్న వారికి నేనున్నానంటూ తన వంతు సాయం చేస్తూ మానవత దృక్పథం తో 7,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు,మాజీ మున్సిపల్ ఫ్లోర్ అర్ధ సుధాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రక్తదాతలకు అభినందనలు

-డాక్టర్ వివేకానంద కామినేని హాస్పిటల్స్






**హైదరాబాద్,జూన్14, సామాజిక తెలంగాణ:**

ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా కామినేని హాస్పిటల్స్ లో నిర్వహించిన ప్రపంచ రక్తదాతల దినోత్సవ కార్యక్రమంలో అభ్యుదయ ఎద్యుకేషనల్ సొసైటీ ప్రతినిధులు పాల్గొని రక్తదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆ సంస్థ ఫౌండర్ ఎం అశోక్ ను శాలువా కప్పి కామినేని హాస్పిటల్స్ యాజమాన్యం సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ వివేకానంద డాక్టర్ గోకుల్ డాక్టర్ సత్యనారాయణ తదితరులు పాల్గొని స్వేచ్ఛ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులకు శుభాభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కామినేని హాస్పిటల్స్ పిఆర్ఓ డాక్టర్ బి యాదగిరి సేవ్ ఎర్త్ ఫౌండేషన్ ఫౌండర్ చైర్మన్ డాక్టర్ టి సురేందర్ స్వేచ్ఛ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు చల్లా కోటి, అబ్రహం, రమేష్ తదితరులు పాల్గొన్నారు

www.samajikatelanganadaily.in APTEL/2011/39851
సామాజిక తెలంగాణ
జాతీయ తెలుగు దినపత్రిక
జూన్ 15,ఆదివారం 2025

# సనత్ నగర్ హనుమాన్ దేవస్థానంలో హాస్టర్ ప్రైమ్ వారి ఫ్రీ హెల్త్ క్యాంప్




**జూన్ 14 సనత్ నగర్ సామాజిక తెలంగాణ**

సనత్ నగర్ హనుమాన్ దేవస్థానంలో హాస్టర్ ప్రైమ్ హాస్పిటల్ వారు కార్డియాక్ మరియు జనరల్ హెల్త్ స్క్రీనింగ్ ఫ్రీ హెల్త్ చెకప్ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయానికి వచ్చిన భక్తులు ప్రతి ఒక్కరు ఉచిత హెల్త్ చెకప్ చేయించుకున్నారు, ఈ ఉచిత పరీక్షలలో హైట్, వెయిట్, బాడీ టెంపరేచర్, బ్లడ్ షుగర్ ,హిమోగ్లోబిన్, పల్మనరీ ఫంక్షన్, పరీక్షలు ఇసిజి మరియు 2డి ఈకో, డాక్టర్స్ యొక్క సలహాలు ఉన్నాయి

# సెంట్రల్ డీఎస్పీగా మేకలతండా యువకుడు

**యుపీఎస్సీ సీఏపీఎఫ్ ఎగ్జామ్ లో 256 ర్యాంక్ సాధించిన వరప్రసాద్**



**కారేపల్లి సామాజిక తెలంగాణ**




కారేపల్లి మండలంలోని మేకల తండాకు చెందిన యువకుడు బానోతు లక్ష్మీ వరప్రసాద్ సెంట్రల్ డీఎస్పీ పోస్ట్ కు ఎంపికయ్యారు. యూపీఎస్సీ నిర్వహించిన సీఏపీఎఫ్ ఎగ్జామ్ లో 256 వ ర్యాంక్ సాధించి సీఐఎస్ఎఫ్ సెంట్రల్ డీఎస్పీగా సెలెక్ట్ అయ్యారు. కాంగ్రెస్ నేత వైరా ఎమ్మెల్యే ప్రధాన అనుచరుడు భానోత్ రామ్మూర్తి -విజయ దంపతుల కుమారుడైన లక్ష్మి వరప్రసాద్, కారేపల్లి హెూలీఫెయిత్ స్కూల్లో ప్రాథమిక విద్యను అభ్యసించి యూనివర్సిటీ ఆఫ్ ఢిల్లీలో డిగ్రీ పూర్తి చేసి, సోషియాలజీలో పీజీ చేశాడు. యు.పి.ఎస్.సి నిర్వహించిన సీఏపీఎఫ్ ఎగ్జామ్ లో ప్రతిభ కనపర్చి సెంట్రల్ డిఎస్పీగా ఎంపికైనాడు. ఇద్దరు కూతుళ్లను ఎంబిబిఎస్ చదివించి, కుమారుడిని కూడా ఉన్నత చదువులు చదివించి సెంట్రల్ డిఎస్పీగా ఎంపికయ్యేందుకు ప్రోత్సహించిన తల్లిదండ్రు లు బానోతు విజయ-రామ్మూర్తి నాయక్ దంపతులను కారేపల్లి మండల వాసులు అభినందనలు తెల్పుతూ లక్ష్మీ వరప్రసాద్ కు శుభాకాంక్షలు తెల్పుతున్నారు. మేకలతండా లో పండుగ వాతావరణం నెలకొంది.

**అభినందించిన దయాకర్ రెడ్డి**

సెంట్రల్ డీఎస్పీ ఎంపికైన బానోత్ లక్ష్మి వరప్రసాద్ ను రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ ఇంచార్జ్ తంబూరు దయాకర్ రెడ్డి అభినందించారు. మంత్రి క్యాంప్ కార్యాలయంలో లక్ష్మి వరప్రసాద్ అతని తండ్రి బానోత్ రామ్మూర్తి నాయక్ లకు స్వీట్స్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతి రావు, మల్లెల నాగేశ్వరరావు, బానోత్ రూప్లానాయక్, తొగరు శ్రీను తదితరులు ఉన్నారు.

# జూదరుల అరెస్టు



**పాపన్నపేట, సామాజిక తెలంగాణ: జూన్ :-14**

మండల పరిధిలోని నాగ్సా న్ పల్లి గ్రామ శివారులో పేకాట ఆడుతున్న పలువురిని శనివారం పోలీసులు అరెస్టు చేశారు నాగ్సాన్ పల్లి గ్రామ శివారులో పలువురు వ్యక్తులు పేకాట ఆడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం రావడంతో టాస్క్ ఫోర్స్ పోలీసులు, మరియు స్థానిక పోలీసులు రైడ్ చేయగా పేకాట ఆడుతున్న 13 మందిని అదుపులోకి తీసుకొని వారి నుండి రూ 14,330 రూపాయల నగదు, మూడు సెల్ ఫోన్స్, స్వాధీనం చేసుకుని వారిని స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు పోలీసులు తెలిపారు

# చెత్త వాహనాన్ని నేరుగా నడుపుకుంటూ వెళ్లి చెత్తను సేకరించిన....





**ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి**
**-పారిశుద్ధ్య కార్మికుడు అవతారమెత్తిన ఎమ్మెల్యే**
**-పారిశుద్ధ్య కార్మికుల పనితీరును ఉదయం ఐదు గంటల నుండి నేరుగా వెళ్లి పరిశీలించిన ఎమ్మెల్యే**
**-రాష్ట్రంలో అత్యంత క్లీన్ అండ్ గ్రీన్ గా మిర్యాలగూడ పట్టణంగా తీర్చిదిద్దుతా**



**మిర్యాలగూడ ప్రతినిధి// జూన్ 14:(సామాజిక తెలంగాణ):-**

ఈరోజు మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలో విధులు నిర్వహించే పారిశుద్ధ్య కార్మికుల పనితీరుని ఉదయం 5గంటలకు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి నేరుగా పరిశీలించారు. జవాన్లు, వాహన డ్రైవర్లతో సమావేశం నిర్వహించి పట్టణ పారిశుద్ధ సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. పట్టణ పరిశుభ్రత విషయంలో గతంలో లాగా మున్సిపల్ సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటానంటూ హెచ్చరించారు. ఎప్పటికప్పుడు చెత్తను సేకరించి స్వచ్ఛ మిర్యాలగూడగా తీర్చిదిద్దాలని సూచించారు. మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుడి అవతారంలో చెత్త వాహనాన్ని నడుపుకుంటూ గాంధీనగర్ కు వెళ్లి ఎమ్మెల్యే నేరుగా చెత్తను సేకరించారు. అనంతరం పట్టణంలోని గణేష్ మార్కెట్, ఇతర ప్రాంతాలను కాలినడకన వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ అంటే దేవాలయం లాంటిదని దానిని ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందిని కోరారు. పారిశుద్ధ్య విషయంలో ఆబాధ్యతగా పనిచేయలేమనుకున్న వారు విధుల నుండి తప్పుకోవాలన్నారు. బాధ్యతగా పనిచేసే కార్మికులకు ఎప్పుడు నేను అండగా ఉంటూ వారికి కావాల్సిన సదుపాయాలను ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. మిర్యాలగూడను స్వచ్ఛ పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో మున్సిపాలిటీ సిబ్బంది కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మేము సైతం మిత్రమండలి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో డాక్టర్ మధుసూదన్ రావు కి ఘన సన్మానం





**సామాజిక తెలంగాణ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో న్యూస్ జూన్ 14**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం మణుగూరులో మేముసైతం మిత్రమండలి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచితసేవ కార్యక్రమంలో భాగంగా...మేము సైతం మిత్రమండలి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు రెండు తెలుగు రాష్ట్రాల ఆంధ్రప్రభ దిన పత్రిక జనరల్ మేనేజర్ పసునూరి భాస్కర్ ఆదేశాలమేరకు కరకగూడెం మండలం అనంతారం గ్రామవాసి డాక్టర్ మధుసూదన్ రావు గత 35 సంవత్సరాల నుండి మణుగూరు, పినపాక, కరకగూడెం, అశ్వాపురం, గుండాల మండలలకు చెందిన ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తూ ఈ 5మండలాల ప్రజలతో ఎన్నో మన్ననలు పొందుతున్నారని తెలిసి..మేము సైతం మిత్రమండలి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వారిని సగౌరవంగా ఆహ్వానించి ఘనంగా. శాలువాతో సన్మానించి వారికి వెంకటేశ్వర స్వామి విగ్రహాన్ని బహుకరించడం జరిగింది చెయ్యడం ..ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కోశాధికారి రంగా శ్రీనివాసరావు... కార్యక్రమాల నిర్వహణ ఇన్చార్జి చిందుకూరి ఏడుకొండలు... అంబులెన్స్ డ్రైవర్ ప్రదీప్ ట్రస్ట్ సభ్యులు పి జగన్మోహన్ తమ్మిశెట్టి వాసు.. చిందుకూరి రామారావు.. అమూల్ శ్రీను.. ఎం గణేష్.. ఏ సాయి తేజ.. జెంటిల్మెన్ సతీష్ తదితరులు పాల్గొన్నారు

# స్థభం ఈరిగిపోయే స్థితల ఉన్న పట్టించుకొని కరెంటు అధికారులు




**సామాజిక తెలంగాణ ప్రతినిధి**

ఆందోల్ నియోజకవర్గం వట్పల్లి మండల్ భూత్కూర్ గ్రామం లో విధ్యుత్ శాఖ వాళ్ళకి మా బాధ 10 సార్లు చెప్పిన పట్టించుకోని అధికారలు

నా పేరు గొర్రిల్ల మల్లేశం మా ఇంటి దగ్గర ఒక స్థాభనికి సుమారు 18 వైర్స్ ఉన్నాయి మరియు స్టాభం పూర్తిగా ఖరాబ్ అయింది 20 సంవత్సరాల క్రితం వేసిన స్థాభం వంగిపోతుంది దయచేసి అధికారులు పట్టించుకోగలరని మనవి. ఎన్నో సార్లు ఫోన్ చేసిన చేస్తా అన్నారు మర్చిపోతున్నారు %రాజు% ప్రవీణ్ గారు, మా గ్రామ లైన్ స్వామి గారు పటించుకోవడం లేదు భారీ వర్షం వస్తే మా ఇంటి పైన పడిపోతే పరిస్థితి ఘోరంగా ఉంటుంది అని మల్లేశం మరియు గ్రామస్తులు తెలిపారు

# రక్తదానం చేసిన పలువురు స్వచ్ఛంద సేవకులు

**అభినందనలు తెలిపిన డాక్టర్ గోకుల్ రఘురాం కామినేని హాస్పిటల్స్ అడ్మిన్ హెడ్**




**హైదరాబాద్, జూన్ 14, సామాజిక తెలంగాణ:**

ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా కామినేని హాస్పిటల్స్ లో నిర్వహించిన ప్రపంచ రక్తదాతల దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని పలువురు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు రక్తదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా స్వేచ్ఛ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు కూడా రక్తదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆ సంస్థ ఫౌండర్ డాక్టర్ చల్ల కోటయ్య ను శాలువా కప్పి కామినేని హాస్పిటల్స్ యాజమాన్యం సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ వివేకానంద, డాక్టర్ గోకుల్, డాక్టర్ సత్యనారాయణ, తదితరులు పాల్గొని స్వేచ్ఛ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులకు శుభాభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కామినేని హాస్పిటల్స్ వీఆర్వో బి యాదగిరి సేవ్ ఎర్త్ ఫౌండేషన్ ఫౌండర్ చైర్మన్ డాక్టర్ టి సురేందర్ అభ్యుదయ ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపకులు ఎం అశోక్ అబ్రహం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సామాజిక తెలంగాణ
జాతీయ తెలుగు దినపత్రిక
జూన్ 15,ఆదివారం 2025

# విద్యార్థుల కు భవిష్యత్తు విద్య ఒకటే





### -విద్యా పేదవాడి ఆయుధం విద్య ఒక్కటే ఆర్ కృష్ణయ్య

**సామాజిక తెలంగాణ**

బి సి టి ఏ ఆధ్వర్యంలో ఈరోజు స్టాన్లీ ఆడిటోరియం నందు మహాత్మ జ్యోతిరావు పూలే ప్రతిభా పురస్కారాలు హైదరాబాదు జిల్లా అన్ని ప్రభుత్వ పాఠశాలలో అత్యధిక మార్కులు సాధించిన 180 మంది విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు, గౌరవ రాజ్యసభ సభ్యులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య గారు, గౌరవనీయులు పెద్దలు ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య గారు విద్యార్థులకు మెడల్స్ ప్రశంసా పత్రాలు అందించడం, ప్రధానోపాధ్యాయులకు లేదా సీనియర్ ఉపాధ్యాయులకు సన్మానించడం జరిగింది ఈ సందర్భంగా ఆర్ కృష్ణ అన్న గారు మాట్లాడుతూ పేద పిల్లలకు సన్మానం చేయడం బి సి టి ఏ సంఘాన్ని ప్రశంసిస్తూ ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో చేయాలని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కష్టపడి చదివి సమాజంలో ఒక గొప్ప స్థాయిలో ఉండాలని, మీకు చదువు మాత్రమే అన్ని ఇస్తుంది చదువు లేకపోతే మనిషి ఏమి సాధించలేడు ఏదైనా సాధించాలంటే కష్టపడి చదవాలని పేదరికం చదువుకి అడ్డంకి కాదని ఏ విద్యార్థి అయినా ఏ ఇబ్బంది వచ్చినా నేనున్నానని విద్యార్థుల్లోకానికి భరోసా ఇచ్చాడు, అదేవిధంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు చాలా ధైర్యవంతులు ఏ సమస్య వచ్చినా ఎదుర్కొనే సత్తా ఈ విద్యార్థులు కలదని ఇక్కడ వేదిక మీద ఉన్న అందరు కూడా ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని పైకి వచ్చినవారే కాబట్టి మీరు ఏది కావాలనుకున్న చదువు ద్వారా



మాత్రమే నెరవేర్చుకోగలుగుతారు అని చెప్పారు,గౌరవ ఎంఎల్సి మల్కా కొమురయ్య గారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల, విద్యార్థుల సంక్షేమం కోసం పాటుపడతానని ఉపాధ్యాయులందరూ కూడా విద్యార్థులని భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయ లోకాన్ని కోరారు, సమస్యల మీద నిరంతరం ప్రభుత్వంతో చర్చించి పరిష్కార మార్గాలు చూపిస్తానని, ఈ కార్యక్రమం నిర్వహించడం నిజంగా అభినందనీయం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సన్మానం చేయడం అభినందనీయం అని ఈ కార్యక్రమం నిర్వహిస్తున్న బి సి టి ఏ అభినందిస్తున్నాను, బి సి డి ఏ రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ బహుజన క్లాస్ టీచర్స్ అసోసియేషన్ 33 జిల్లాలో మహాత్మ జ్యోతిరావు పూలే అవార్డ్ లని అన్ని జిల్లాల్లో నిర్వహించాలని అనుకున్నాము ఇప్పటికే చాలా జిల్లాలో నిర్వహించడం జరిగింది భవిష్యత్తులో అన్ని జిల్లాలో నిర్వహిస్తామని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు అందరు కూడా పేద విద్యార్థులు వీరిని ఎంకరేజ్ చేయడం వల్ల రాబోయే రోజుల్లో మళ్లీ మేమే మొదట రావాలని ఆలోచన ఇప్పటినుంచే కలగాలని ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నాం, సావిత్రిబాయి జ్యోతిబాపూలే దంపతులను ఆదర్శంగా తీసుకొని విద్య అనేది అన్ని వర్గాలకు అందాలి, విద్య ద్వారా మాత్రమే గౌరవ మర్యాదలు లభిస్తాయని, తల్లిదండ్రుల ఆస్తులు



మన మంచిగుంటే మిగులుతాయి లేకపోతే ఏవి మన చేతిలో ఉండవు విద్య ద్వారానే అన్ని సాధించుకోగలుగుతామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్ఎస్సి పరీక్షల డైరెక్టర్ జనరల్ కృష్ణారావు గారు మాట్లాడుతూ ఈ సంవత్సరం పకడ్బందీగా పరీక్షలు నిర్వహించి ఫలితాలు ప్రకటించడం జరిగింది. అందరూ పరీక్షలు మంచిగా రాసి ఉత్తీర్ణై స్కూల్లో టాప్ మార్కులు తెచ్చుకున్న మీ అందరిని విద్యార్థులను, ఉపాధ్యాయులను, హెడ్మాస్టర్లను, అభినందిస్తున్నానని తెలియజేశారు, బిసిటిఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ గౌడ్, ఎస్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాక్టో చైర్మన్ సదానందంగౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులను చేర్పించాలని అదేవిధంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నటువంటి బిసిటి రాష్ట్ర జిల్లా కార్యవర్గాన్ని అభినందిస్తున్నానని ప్రభుత్వ పాఠశాల నిలబెట్టుకునే బాధ్యత మనపైనే ఉందని తెలియజేశారు ,హెడ్మాస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు జాక్టో ట్రెజర్ హేమచంద్రుడు, బి సి టి ఏ జిల్లా అధ్యక్షులు కార్యదర్శులు బి.సంతోష్ కుమార్ ఆర్. లక్ష్మీ కాంతారావు, రాఘవేందర్ ఇఫ్తాకర్, రామ సుబ్బారావు, సుభాష్, యాదగిరి, బడే సాబ్ జిల్లా రాష్ట్ర నాయకులు పాల్గొనడం జరిగినది.

# అత్తు ఇమామ్ అధైర్య పడకు...

- కష్టకాలంలో పార్టీలో ఉన్న వారికే నామినేటెడ్ పదవులు
- పార్టీలో ఎవరు కష్ట పడుతున్నారో అన్ని వివరాలు తెప్పించుకుంటున్నాం
- ఆప్యాయంగా పలకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**(సామాజిక తెలంగాణ సిద్దిపేట బ్యూరో... లింగాల బాబు)**

అత్తు ఇమామ్ అధైర్య పడకు నీకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీని ఇచ్చినట్లు సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ సిద్ధిపేట పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. హైదరాబాదులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సిద్ధిపేట పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అత్తు ఇమామ్ ఎలా ఉన్నావు అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ సిద్దిపేటలో కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవానికి కృషి చేయాలి అని అందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పని చేయాలని అన్నారు. సిద్దిపేట ప్రజలందరు బాగున్నారా అని అడిగారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా చేసుకొని కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి వివరించాలి అని అన్నారు. అందరి వివరాలు తెప్పించుకుంటున్నాము అని పార్టీని నమ్ముకుని ఉన్న వారికే మొదటి ప్రాధాన్యత, పదవులు కట్టబెడతామని హామీ ఇచ్చారు అని అన్నారు.

# నేడు తలసేమియా పిల్లల కోసం రక్తదాన శిబిరం



**హైదరాబాద్, జూన్ 14, సామాజిక తెలంగాణ:**



ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం రోజున తలసేమియా బాధితుల కోసం మెగా రక్తదాన శిబిరాన్ని (కరెంట్ ఆఫీస్ పక్కన)వనస్థలిపురం వెల్ఫేర్ అసోసియేషన్ భవనం నందు ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమం యువకెరటం సొసైటీ,శ్రీ నక్క వెంకటమ్మ యాదవ్ ,శ్రీ నక్క యాదగిరి స్వామి యాదవ్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ ఫౌండేషన్ (ఎన్ వై ఎస్ వై), ప్రభంజనం చేయూత, సేవ్ ఎర్త్ ఫౌండేషన్, వనస్థలిపురం ఫోటో & వీడియో గ్రాఫర్ వెల్ఫేర్ అసోసియేషన్ అసోసియేషన్, టీజీఎంపీసీ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా రక్తదాతలకు మనవి చేశారు. ఈకార్యక్రమంలో నక్క శ్రీనివాస్ , శ్రీధర్ , కైఫ్, వలీ, సందీప్, సైదులు, స్వదేశీ భూషణ్ అవార్డు డాక్టర్ సురేందర్, రాంరెడ్డి,రాజేష్,సాయివర్మ, రామ్ ప్రసాద్,బాలకిషన్, పవన్ కుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఒకే ఒక్క నాయకుడు మంద కృష్ణ మాదిగ

### -బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను కొనసాగితామని చెప్పారు.

**సామాజిక తెలంగాణ**

సిద్దిపేట జిల్లా కొండపాక మండలం దుద్దెడా గ్రామంలో పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ చేతుల మీదుగా బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాన్ని ఆవిష్కరణ చేసినారు.పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ మాట్లాడుతూ...ఇరవై ఏళ్ల క్రితం రద్దు కాబడిన ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని తిరిగి డిల్లి స్థాయిలో పోరాడి మళ్ళీ సాధించడం జరిగింది.దాని ఫలాలు వంద తరాలకు అందబోతున్నాయి.ఇలా చెప్పుకుంటే అనేక పోరాటాలు , అనేక ఫలితాలు ఉన్నాయి.అందులో ప్రధాన ఘట్టాలను మాత్రమే పైన పేర్కొనబడినవి.గత ముప్పై ఏళ్ల కాలంలో ఎంచుకున్న అంశం మీద నిర్ణయం తీసుకొని, దాని సాధనకు కార్యాచరణ చేపట్టి , ఉద్యమ నిర్మాణంతో పోరాటం చేసి ప్రతి డిమాండ్ ను





సాధించిన చరిత్ర మంద కృష్ణ మాదిగ గారిది.మంద కృష్ణ మాదిగ ఒక్కసారి టార్గెట్ పెట్టుకున్నాడంటే సాధించదాక వదిలిపెట్టలేదు.అందుకే ఇండియాలో వంద శాతం సక్సెస్ రేట్ ఉన్న ఒకే ఒక్క నాయకుడు మంద కృష్ణ మాదిగ.మంద కృష్ణ మాదిగ గారి చేతిలో అధికారం లేదు, పదవీ లేదు,కానీ కేవలం ఉద్యమ శక్తితోనే కోట్లాది మంది ప్రజలకు లబ్ది చేకూర్చాడు. కులంతో,మతంతో సంబంధం లేకుండా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించిన చరిత్ర మంద కృష్ణ మాదిగ గారి నాయకత్వానిది.నేటి ఆధునిక భారతదేశంలో ఉద్యమ శక్తితో, పోరాట పటిమతో ఎన్నో విజయాలు సాధించి , వాటి ఫలాలు కోట్లాది ప్రజలకు అందించిన ఒకే ఒక్క నాయకుడు శ్రీ మంద కృష్ణ మాదిగ గారు మాత్రమే.ఇలాంటి చరిత్రకు పద్మశ్రీ ఒక ఉపశమనం మాత్రమే.ఈ చరితకు , ఈ ఘనతకు దక్కాల్సింది, చెందాల్సింది ఎంతో ఉంది.ప్రజలు ఆ నిర్మాణానికి పునాదులుగా నిలుస్తారని ఆశిస్తున్నాం. ఇందులో సిద్దిపేట జిల్లా ఇంచార్జి మంద కుమార్ మాదిగ. మల్లిగారి యదన్న మాదిగ. లింగంపల్లి శ్రీనివాస్ మాదిగ బాకీ ప్రభాకర్ మాదిగ. చేబర్తి యదన్న మాదిగ, ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# BGR ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి 10,000 రూపాయల ఆర్థిక సహాయం అందించిన ఫౌండేషన్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ ముఖ్యనేత బచ్చుపల్లి గంగాధర్



**నకిరేకల్ జూన్ 14 సామాజిక తెలంగాణ న్యూస్**



నకిరేకల్ మండలం తన సోంత గ్రామం మంగళపల్లికి చెందిన ఒక నిరుపేద కుటుంబానికి చెందిన లివారణాసి రాములు ఇటివలే ఆకాల మరణం చెందగ,కుటుంబ సభ్యులను ఓదార్చి, పరామర్శించి తక్షణ ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం చేసి, కుటుంబానికి అండగ వుంటానని భరోసానిచ్చిన BGR ఫౌండేషన్ బొచ్చు పెల్లి గంగాధర్ ఈ కార్యక్రమానికి మరియు (వారితోపాటుగ) Smc మాజీ చైర్మన్ గునగంటి సురేష్ దోరేపల్లి మల్లయ్య కందికంటి రమేష్ కొప్పుల వెంకన్న తుమ్మల నాగేష్ పురాణం రంగప్ప గారు,పర్వతం యాదయ్య ,వల్కి సైదులు కల్లేం ఈదయ్య పూల సతీష్ మరియు తధితరులు నివాళ్ళు అర్పించారు.

# ఘనంగా ఎడవల్లి శ్రీనివాస రెడ్డి జన్మదిన వేడుకలు

**మిర్యాలగూడ ప్రతినిధి// జూన్ 14:(సామాజిక తెలంగాణ):-**

మిర్యాలగూడ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తెలంగాణ రాష్ట్ర మలిదశ ఉద్యమ నాయకులు మిర్యాలగూడ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పట్టణ బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఎడవల్లి శ్రీనివాస రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మిర్యాలగూడ పట్టణం రెడ్డి కాలనీలో గల బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం పట్టణ టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు భారీ కేక్ ను కోసి శ్రీనివాస రెడ్డి కి తినిపించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమములో దుర్గంపూడి నారాయణ రెడ్డి, అన్నబీమోజు నాగార్జున చారి, ధనావత్ చిట్టిబాబు నాయక్, బైరం సంపత్, నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, ఎండి. మాగ్దూమ్ పాషా, ఎండి. ఇలియాస్ ఖాన్, ఎండి.మాజీద్, ఎండి. షోయబ్, చౌగాని బిక్షం, అంగోతు హాతీరామ్ నాయక్, పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, మజ్జిగపు సుధాకర్ రెడ్డి, గుండెబోయిన చందు యాదవ్, లింగంపల్లి చీర0జీవి, యర్రమళ్ళ దినేష్, ఈశ్వర్ చారి, సాదినేని శ్రీనివాస రావు, బీమ్ల నాయక్, దుండిగాల అంజయ్య, ఐల వెంకన్న, దుర్గాప్రసాద్, కనకయ్య, పెండ్యాల పద్మ, రమా, ధనమ్మ, ఉమా, రాధ, బుజ్జి, వినోద్, కొర్రపిడత లింగా రాజు, బాల సత్యనారాయణ, నాగిరెడ్డి, ధనావత్ ప్రకాష్ నాయక్ డీపీన్. ఎలగుబెల్లి నాగరాజు,



ఖాజా, జానకిరెడ్డి, మన్నెం శ్రీనివాస రెడ్డి, మలావత్ రవీందర్ నాయక్, అంజనేయులు, నాగభూషణం, ఎస్డీ, షేక్ ఫయాజ్, నాగు నాయక్, అనంత రెడ్డి, రామవతరం, డొనేటి సైదులు, మస్తాన్, దుర్గయ్య, చింటూ, నాంపల్లి జగన్, కందుల నాగిరెడ్డి, అనిల్ నాయక్, శ్రీను నాయుడు తదితరులు ఉన్నారు.

## తిరందాసు గోపి విజ్ఞాన కేంద్రం నిర్మించుకుందాం కార్మిక ఉద్యమాన్ని కాపాడుకుందాం

గోశిక కరుణాకర్







**సామాజిక తెలంగాణ, యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మున్సిపాలిటీ న్యూస్, జూన్ 14.**

. ఉమ్మడి నల్లగొండ జిల్లా కార్మికోద్యమ నిర్మాణంలో కీలక పాత్ర పోషించి యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజా సమస్యలపై అహర్నిశలు శ్రమించి, ప్రజా ఉద్యమంలో పెనవేసుకున్న జీవిత ప్రస్థానంలో తుది శ్వాస వరకు కొనసాగి కామ్రేడ్ గోపి భౌతికంగా దూరమయ్యారని అన్నారు. గోపి స్మారకార్థం ప్రజా గ్రంథాలయం, ఆడిటోరియం హాల్ ను భువనగిరి జిల్లా కేంద్రంలో నిర్మించటానికి, అన్ని తరగతుల ప్రజలందరికీ అందుబాటులో ఉండే విధంగా రూపకల్పన చేస్తున్నామని, మంగళవారం రోజున సిపిఎం పార్టీ చౌటుప్పల మున్సిపాలిటీ కమిటీ సమావేశంలో గోశిక కరుణాకర్ మాట్లాడారు. సిపిఎం పార్టీ ఒకవైపు ప్రజా పోరాటాలు చేస్తూనే సేవా కార్యక్రమాల ద్వారా ప్రజాదరణ పొందుతుందని అన్నారు. రాజకీయ విలువల కోసం రాజీలేని పోరాటాలు చేస్తున్నది. కేంద్ర ప్రభుత్వం రాజకీయాలను మతాన్ని మిళితం చేస్తూ విభజన రాజకీయాలు చేయడం, దేశ పురోగమనానికి ఆటంకంగా మారుతున్నది. నానాటికి పెరుగుతున్న దారిద్యం, దోపిడి, నిరుద్యోగం, విష సంస్కృతి, అత్యాచారాలు, దేశంలో రోజురోజుకు పెరుగుతున్నాయని అన్నారు. కార్మిక, కర్షక ప్రజా ఉద్యమ నాయకుడు అమర జీవిత గోపి విజ్ఞాన కేంద్రం ప్రజా గ్రంథాలయం, ఆడిటోరియం నిర్మాణానికి ఆర్థిక తోడ్పాటును అందించాలని విజ్ఞప్తి చేస్తూ కరపత్రం కమిటీ విడుదల చేయడం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా, నాయకులు బండారు నరసింహ, బత్తుల దాసు, బాత రాజు దశరథ, ఉష్కాగుల శ్రీను, కందగట్ల ఆనంద్, భావనలపల్లి స్వామి, తూర్పునూరు మల్లేశం, చికూరు ఈ దయ, సిలువేరు జంగయ్య, ప్రకాష్, తదితరులు పాల్గొనడం జరిగింది.

# చెరువును తలపిస్తున్న నార్కెట్పల్లి అద్దంకి హైవే రోడ్డు





**-రోడ్డుపై నీరు నిలవడంతో డెంగీ మలేరియా టైఫాయిడ్ వంటి అంటువ్యాధులు వచ్చే అవకాశం**
**-అధికారులు చొరవ తీసుకొని ఆ నీటిని నిలువ లేకుండా చేయాలని కోరుతున్న గ్రామ ప్రజలు**

**మాడుగులపల్లి/ నల్గొండ/ జూన్ 14:(సామాజిక తెలంగాణ):-**
మాడుగులపల్లి మండల కేంద్రంలో నార్కెట్పల్లి అద్దంకి ప్రధాన రహదారిపై చెరువును తలపిస్తుంది. రోడ్డుపై నీరు బురద చేరటంతో కాళ్లు నడిపిన వెళ్లేవారు నీటిలో నుంచి వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడింది. ఆ రహదారిపై ఇరువైపులో మురుగు కాలువ లేకపోవడంతో రోడ్డుపై మురుగునీరు చేరుతుంది. ఈ మధ్యలో కురిసిన వర్షాల కారణంగా రోడ్డుపై నీరు చేరి చెరువులా మారింది. నీరు ఎటు వెళ్లే మార్గం లేక రోడ్డుపై ఉన్న నీరు ఆకుపచ్చగా మారింది. ఆ నీటిలో దోమలు వృద్ధి చెందుతున్నాయి. గ్రామం నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లాలంటే మురుగునీటిని దాటుకుంటూ వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. కాలినడకన వెళ్లే వారికి పక్కనుండి వాహనాలు వెళ్లే క్రమంలో మురికి నీరు అంత మనుషులపై చిల్లిపడటం తొ అలర్జీ వస్తుంది. నెలల తరబడి నిలిచి ఉన్న మురికి నీటితో రాకపోకలు సాగించడం వల్ల అంటువ్యాధులు వస్తు ఇబ్బందులు పడుతున్నాము అని గ్రామస్తులు వాపోతున్నారు. అక్కడ ఉన్న కాలనీవాసులు ఎన్ని మార్లు అధికారులకు చెప్పిన వారు పట్టించుకోకపోవడంతో ఆ రహదారి చెరువును తలపిస్తుంది. అక్కడ నీరు ఎక్కువగా నిలవడం వలన పగలు రాత్రి అనే తేడా లేకుండా దోమలు కొడుతున్నాయని దీంతో ఏ రోగాలు వస్తాయో అనే ఆందోళనలో స్థానికులు వాపోతున్నారు. గ్రామ పంచాయతీ అధికారులకు ఎన్ని మార్లు చెప్పిన పట్టించుకున్న పాపాన పోలేదని గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామ పంచాయతీ నిధులు పారిశుద్యానికి వెచ్చించాలని, ఉన్నత అధికారులకు ఎన్ని మార్లు చెబుతున్న ఆ గ్రామంలో అమలు జరగడంలేదని. గ్రామంలో అపరిశుభ్రత కారణంగా డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ వంటి వ్యాధులు ప్రబులుతున్నాయి కావున అధికారులు చొరవ తీసుకొని ఈ నీటిని నిలువ లేకుండా చేయాలని గ్రామస్తులు అధికారులను కోరుచున్నారు.

# నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం






**మక్తల్ :జూన్ 14: సామాజిక తెలంగాణ న్యూస్:**
నారాయణపేట జిల్లా (డిసిసి) అధ్యక్షులైన కె.ప్రశాంత్ కుమార్ రెడ్డిగారి ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో చేపట్టడం జరిగింది ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐసిసి సెక్రెటరీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్& మాజీ ఎంపీ విశ్వనాథన్ (టి పి సి సి) నారాయణపేట జిల్లా అబ్జర్వర్లు వేణు గౌడ్ సంధ్య రెడ్డి జై బాబు జై భీమ్ జై సంవిధాన్ కోఆర్డినేటర్ ధారాసింగ్ నాయక్ నారాయణపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ విజయ్ కుమార్ నాయకులు సుజేంద్ర శెట్టి పాల్గొన్నారు ముందుగా గుజరాత్ లో విమానం పేలి చనిపోయిన వారందరికీ మౌనం పాటించి ఈ యొక్క ముఖ్య కార్యక్రమాన్ని ఉద్దేశించుకొని రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్ లో ఖచ్చితంగా నారాయణపేట జిల్లాలోని అన్ని మండలాల్లో గ్రామాల్లో సర్పంచులు ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, మున్సిపల్ చైర్ పర్సన్స్ మరియు( పి ఎస్ ఎస్ సి )లు మొదలైనవన్నింటిని రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్ లో కాంగ్రెస్ పార్టీ గెలవాలని విశ్వనాథన్ గారు చెప్పడం జరిగింది ఈనెల 20 లోపుగా డీసీసీ కార్యవర్గం,బ్లాక్ మండలాల అధ్యక్షులందరు కలిసి అబ్జర్వర్ల జిల్లా డిసిసి అధ్యక్షుడి పర్యవేక్షణలో ఉండి కార్యవర్గాన్ని పూర్తి చేయాలని విశ్వనాథన్ గారు తెలియజేయడం జరిగింది రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున నారాయణపేట జిల్లా కేంద్రంలో మీటింగ్ నిర్వహించబడుతుందిఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్లు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, నారాయణపేట జిల్లాలోని అన్ని మండలాల అధ్యక్షులు & ఉపాధ్యక్షులు,టౌన్ అధ్యక్షులు,జిల్లా& మండలాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు( ఐ ఎన్ టి యు సి) & సేవాదళ్ అధ్యక్షులు (ఎన్ ఎస్ యు ఐ ఐ) అధ్యక్షులు బిసి& మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్సీ&ఎస్టీ సెల్ అధ్యక్షులు జిల్లా కార్యవర్గం,ముఖ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# వివాద స్థల విషయమై ఎస్సై విచారణ




**కారేపల్లి సామాజిక తెలంగాణ**
కారేపల్లి క్రాస్ రోడ్ లోనే వివాదాస్పదంగా ఉన్న ఇంటి స్థల విషయమై శనివారం కారేపల్లి ఎస్సై బైరు గోపి విచారణ చేపట్టారు. గత కొంతకాలంగా ఇంటి స్థలం ఇరు వర్గాల మధ్య వివాదం కొనసాగుతుంది. ఇరు వర్గాలకు చెందిన వారు సంబంధిత పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో, వారి ఫిర్యాదు మేరకు ఎస్సై బైరు గోపి ఘటన స్థలాన్ని పరిశీలించి విచారణ చేశారు. రెండు వర్గాలకు సంబంధించిన వారు ఇచ్చిన సమాచారాన్ని నమోదు చేసుకున్నారు. వివాద స్థలం సంబంధించి ఇది వర్గాల మధ్య ఉన్న ఆధారాలను సేకరించారు. ఈ వివాద స్థలంలో ఎవరు కూడా ఎ లాంటి కట్టడాలను చేపట్టకూడదని ఆయన సూచించారు.

# ఉద్యమకారునికి ఘనంగా పుట్టినరోజు వేడుకలు.



**మహబూబాబాద్ జిల్లా కురవి జూన్ 14 (సామాజిక తెలంగాణ):**
తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, విద్యార్థి సంఘం పోరాట నాయకుడు కమ్యూనిస్టు యోధుడు,కామ్రేడ్ బానోత్ దేవేందర్ నాయక్ జన్మదిన వేడుకల్లో భాగంగా శనివారం కొరవి మండల జర్నలిస్టుల ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్ లో శాలువాతో సత్కరించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ అవార్డు గ్రహీత దళిత సీనియర్ నాయకులు దైదభద్రయ్య, తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, తెలంగాణ జాగృతి జిల్లా కన్వీనర్ పేర్ల గణేష్,టియుడబ్ల్యూజే (ఐజేయు)జిల్లా దాడుల నియంత్రణ కమిటీ కో- కన్వీనర్ బేతమల్ల సహదేవ్, మండల ఉపాధ్యక్షులు గండమల రోశయ్య,సీరోలు మండలం ప్రధాన కార్యదర్శి మడ్డి వీరన్న, చింతపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెర్రిపోతుల మహేష్, సంఘం నాయకులు పోన్నబోయిన వెంకన్న,కొల్లూరు గణేష్,పిడ మర్తి ఉపేందర్, సుధాకర్, నీలం సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు తగిన ప్రాధాన్యత జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మ

**భువనగిరి,జూన్ 14సామాజిక తెలంగాణ**
యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా,కాంగ్రెస్ జిల్లా రివ్యూ మీటింగ్ యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్, అధ్యక్షురాలు అల్కా లంబ గారి సూచనల మేరకు తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతా రావుఆదేశాల మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ అధ్యక్షతన జిల్లా రివ్యూ మీటింగ్ నిర్వహించడం జరిగింది. యాదాద్రి భువనగిరి జిల్లాకు ఇన్చార్జిలుగా నియమింపబడిన స్టేట్ వైస్ ప్రెసిడెంట్. కృష్ణవేణి. దివ్య కళ్యాణి రివ్యూ మీటింగ్ లో పాల్గొని జిల్లా యొక్క రిపోర్టు తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా,జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మ మాట్లాడుతూ మహిళా కాంగ్రెస్ బలోపేతానికి ప్రతి మహిళ ప్రతిష్టాత్మకంగా పనిచేయాలని రాబోయేది స్థానిక సంస్థల,ఎలక్షన్లలో చురుకుగా పాల్గొనాలని కాంగ్రెస్ పార్టీ రేవంతన్న ప్రభుత్వం ఎంతో ప్రతిష్టా త్మకంగా తీసుకున్న ఆరు గ్యారెంటీ,పథకాలను ప్రతి గ్రామంలో గడపగడపకు ప్రతి ఒక్కరికి చేరే విధంగా సోషల్ మీడియా ద్వారా ప్రజల్లోకి పథకాలను తీసుకుపోవాలని తెలియజేశారు.





రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్లలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి దిశగా కార్య క్రమాలను మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించాలని ఎన్నికలలో మహిళలు రాణించాలని సూచించారు. బూతు స్థాయి నుండి మండల్ బ్లాక్ జిల్లా రాష్ట్ర స్థాయి వరకు గ్రాస్ రూట్ లెవల్లో పని చేయాలని దిశా నిర్దేశం చేశారు. మండల కమిటీలు పట్టణ కమిటీలు. గ్రామ కమిటీలు. బూత్ కమిటీలు పూర్తిచేయాలని సూచించారు నెలకు ఒకసారి కంపల్సరిగా జిల్లా రివ్యూ మీటింగ్ నిర్వహించడం, జరుగుతుందని నీలం పద్మ అన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జిలు స్టేట్ వైస్ ప్రెసిడెంట్ కృష్ణవేణి జనరల్ సెక్రెటరి దివ్య. సెక్రెటరీ కళ్యాణి సెక్రెటరీ పావని జిల్లా ఉపాధ్యక్షులు జనరల్ సెక్రెటరీలు,అధ్యక్షులు మండల అధ్యక్షులు మున్సిపల్ అధ్యక్షులు బూత్ కమిటీ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

# "మీ పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలను వేయించండి. వ్యాధుల భారిన పడకుండా చూడండి"






**(సామాజిక తెలంగాణ):కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం)**
తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీలో స్థానిక గ్రామపంచాయితీ లో ప్రైమరీ హెల్త్ సబ్ సెంటర్ నిర్వహించారు. ప్రతి నెల 2 వ శనివారం నిర్వహిస్తారు. చిన్నపిల్లలకు, వ్యాధి నిరోధక టీకాలను ఇచ్చారు. హెల్త్ అసిస్టెంట్ రాణి మాట్లాడుతూ పుట్టిన బిడ్డ నుంచి 16 సంవత్సరాల లోపు పిల్లలందరికీ టీకాలను వేయించండి. వ్యాధుల భారిన పడకుండా వ్యాధి నిరోధక టీకాలను వేయించు కోవాలని కోరారు.పుట్టినప్పుడు ఆసుపత్రిలో ప్రసవం జరిగిన 24 గంటల్లోపు బీసీజీ ఓపివి జీరో డోస్ హైపటైటిస్-బి బర్త్ డోస్ వేయించాలి.పిల్లలకు సమయానికి రోగ నిరోధక టీకాలు వేయించాలి. దానికో క్రమ పద్ధతి ఉంటుంది. నిర్దిష్ట సమయంలో నిర్ణీత క్రమ పద్ధతిలో వ్యాక్సినేషన్ చేయించాలి. అప్పుడే పిల్లలు ఆరోగ్యంగా ఎదుగుతారు. ఈ వ్యాక్సీన్ల వల్ల ప్రాణాంతకమైన 20 రకాల వ్యాధుల బారిన పడకుండా పిల్లల్ని కాపాడుకోవచ్చు. వ్యాక్సినేషన్ల వల్ల పిల్లల్లో రోగనిరోధకశక్తి పెరిగి ప్రమాదకరమైన జబ్బుల బారిన పడకుండా ఉంటారు. సమయానికి వ్యాక్సీన్లు ఇప్పించకపోతే చిన్నారుల ప్రాణాలకు ముప్పు ఏర్పడుతుంది.

**వ్యాధినిరోధక టీకాలు తీసుకోవడం వలన నివారించు వ్యాధులు**

బీసీజీ- టీబి, క్షయ వ్యాధి నివారణకు
ఓపివి ఐపివి- పోలియో వ్యాధి నివారణకు
హైపటైటిస్ బి- కామెర్ల వ్యాధి నివారణకు
పెంటా- ఐదు వ్యాధుల నివారణకు

కంఠ సర్పి, కోరింత దగ్గు, ధనుర్వాతము, కామెర్లు,మెదడు వాపు, మరియు, న్యూ మేనియా. ఎమ్ ఆర్- రెండు వ్యాధుల నివారణకు తట్టు, (మీజిల్స్), రుబెల్లా.డి పి టి- మూడు వ్యాధుల నివారణకు.జెఇ- మెదడు వాపు వ్యాధి నివారణకు. విటమిన్ ఎ అంధత్వ నివారణకు.పి సి వి- నిరంతర దగ్గు జ్వరం శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది స్పృహ కోల్పోవడం.ఆర్ వి వి- తీవ్ర నీళ్ల విరోచనాలు, వాంతులు, జ్వరము కడుపునొప్పి, మూత్రవిసర్జన తగ్గడం, బరువు తగ్గడం.ఈ టీకాలను క్రమ పద్ధతి ప్రకారం గా నిర్దిష్ట కాలపరిమితిలో సూచించిన విధంగా ఈ టీకాలను వేయించుకోవడం వలన పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని ప్రభుత్వం నిర్వహిస్తున్న సబ్ హెల్త్ సెంటర్స్ ను ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని హెల్త్ అసిస్టెంట్ రాణి చెప్పారు. గర్భిణీ స్త్రీలకు టీడీ వ్యాక్సిన్స్ టీడీ1 టిడి2 ఇచ్చారు. ఈ రోజు వేసిన వాక్సిన్స్ వివరాలు గర్భిణీ స్త్రీలకు ముగ్గురికి వాక్సిన్ వేశారు. 9మంది పిల్లలకు వాక్సిన్స్ వేశారు. ఈ హెల్త్ క్యాంప్ లో హెల్త్ అసిస్టెంట్ రాణి, హెల్త్ అసిస్టెంట్ సంపత్ కుమార్, ఆశా వర్కర్లు స్వరూప, మమత పాల్గొన్నారు.

## ప్రత్యేక అధికారుల పాలనలో అమీనాపూర్ గ్రామంలో దళిత వాడకు నీటి కొరత

**(సామాజిక తెలంగాణ) జూన్ 14.**
నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం వేల్పూర్ మండలం అమీనాపూర్ గ్రామంలో ప్రత్యేక అధికారుల పాలనలో ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న పంచాయతీ సెక్రెటరీ సర్పంచులు లేకుండా ప్రజలు ఇబ్బందుల పాలు అవుతున్నారు. ఈ ఉన్న ప్రభుత్వం సర్పంచులను ఎప్పుడు నియమిస్తారని ప్రజలు ఎదురుచూస్తున్నారు. ఈ సమస్యపై అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకొని మాకు మంచినీటి కొరత తీర్చాలని దళిత వాడ ప్రజలు కోరుతున్నారు..

## బల్కంపేట ఎల్లమ్మ పోచమ్మ ఆలయంలో నూతన ఈవో బాధ్యతలు చేపట్టిన మహేందర్ గౌడ్



**జూన్ 14 బల్కంపేట్ సామాజిక తెలంగాణ**
బల్కంపేట్ శ్రీ ఎల్లమ్మ పోచమ్మ దేవస్థానం ఈవోగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన మహేందర్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన అమీర్ పేట్ డివిజన్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మరియు మాజీ పాలక మండలి సభ్యులు ఎం.హనుమంతరావు , వనం శ్రీనివాస్, పోతరాజు కుమార్, రణధీర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు

## నీట్ లో ఆల్ ఇండియా 3050 ర్యాంక్ సాధించిన ఆర్మూర్ పట్టణానికి చెందిన పవార్ కృపా నక్షత్ర.......



**(సామాజిక తెలంగాణ/ ఆర్మూర్ ప్రతినిధి జూన్ 14)**
ఆర్మూర్ పట్టణానికి చెందిన పవార్ కృపా నక్షత్ర కి కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ వారు దేశ వ్యాప్తంగా ఉన్న ఎం.బి.బి. ఎస్. కాలేజీలలో ప్రవేశాల కోసం నిర్వహించిన నీట్ 2025 పరీక్షలో ఆల్ ఇండియా 3050 ర్యాంక్ సాధించడం జరిగింది. విద్యార్థిని తల్లి తండ్రులు శ్రీమతి మరియు శ్రీ అంబిక ప్రవీణ్ పవార్ లు మాట్లాడుతూ తమ కూతురు పాఠశాల విద్యాభ్యాసం పట్టణంలోని విద్య హై స్కూల్ లో మరియు ఇంటర్మీడియట్ శ్రీ చైతన్య కళాశాల , హైదరాబాద్ లో తన పూర్తి చేయడం జరిగిందని వారు తెలియచేశారు. పవర్ కృపా నక్షత్ర మాట్లాడుతూ తల్లిదండ్రుల కృషి ఉపాధ్యాయుల శ్రమ ఎంతో ఉందని వారి యొక్క పట్టుదలతో మరియు వారి యొక్క ఆశీస్సులతో ఈ యొక్క ర్యాంకు సాధించినందుకు వారికి ప్రత్యేక అభినందనలు తెలుపుతూ వారి యొక్క శ్రమ వృధా కాకుండా నా యొక్క వైద్య వృత్తిలో భాగంగా ఇతరులకు సేవ చేసే అదృష్టం వచ్చినందుకు ఆనందంగా ఉందని తెలిపారు

## నేడే కలుగొట్ల గ్రామానికి పద్మశ్రీ, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ రాక.

### కలుగొట్లలో మహనీయుల విగ్రహావిష్కరణ కార్యక్రమ ఏర్పాట్లను పరిశీలించిన - జిల్లా ఎమ్మార్పీఎస్ సమన్వయ కర్త,జిల్లా కన్వీనర్,మండల ఇంచార్జి



**జోగులాంబ గద్వాల జిల్లా(సామాజిక తెలంగాణ దినపత్రిక)జూన్ 14 :**
ఉండవెల్లి మండలం,కలుగొట్ల గ్రామంలో రేపు అనగా 15 తేదీన ఆదివారం మధ్యాహ్నం రెండు గంటలకు మహాత్మ జ్యోతిబాపూలే బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గార్ల విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పద్మశ్రీ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ గారు విచ్చేస్తున్న శుభ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా సమన్వయకర్త మస్తాన్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ పోగుల రాజేష్ మాదిగ,జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు జయరాజు మాదిగ, శ్రీను మాదిగ సభా స్థలానికి చేరుకొని ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... రేపు జరగబోయే మహనీయుల విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పద్మశ్రీ, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ విచ్చేస్తున్న శుభ సందర్భంగా జిల్లాలోని ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు, మందకృష్ణ మాదిగ అభిమానులు,పెద్ద ఎత్తున కలుగొట్ల గ్రామానికి చేరుకొని సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మీసాల గణేష్.కమలాకర్. శంకర్. మధు. రాజు సంతోష్ తదితరులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## బిఎస్పీ గద్వాల నియోజకవర్గం అధ్యక్షులు గా ఎన్నికైన సందర్భంగా బండారి యస్. రాజుకు ఘనంగా సన్మానం

### స్వేరో మాజీ జిల్లా అధ్యక్షులు వేమన గారి ఆధ్వర్యంలో.



**జోగులాంబ గద్వాల జిల్లా(సామాజిక తెలంగాణ దినపత్రిక)జూన్ 14 :**
గద్వాల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బిఎస్పీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో బండారి ఎస్.రాజు బహుజన సామాజ్ పార్టీ గద్వాల నియోజకవర్గ అధ్యక్షులు గా ఎన్నికైనందుకుగాను శనివారం సన్నిహితులు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసి సన్మానించి స్వీట్ పంచారు.బహుజన సిద్ధాంతాన్ని మహనీయుల ఆశయాలను సమాజానికి చెప్పి చైతన్యం చేసి దేశంలో 90 శాతం ఉన్న బహుజన పాలకులుగా మార్చి అసెంబ్లీ పార్లమెంటుకు పంపడమే లక్ష్యంగా గద్వాల నియోజకవర్గంలో పనిచేయాలని నిర్ణయం తీసుకున్నారు రాబోయే పంచాయితీ ఎన్నికల్లో ప్రతి గ్రామంలో అభ్యర్థులను నిర్ణయించి వారి గెలుపు కృషి చేస్తామన్నారు.గద్వాల నియోజకవర్గంలో బహుజన సమాజ్ పార్టీ ప్రతి గ్రామానికి తీసుకెలుతామాన్నారు.ఈ కార్యక్రమంలో ,హెచ్ ఎమ్ నర్సింహులు,కార్తీక్, నరేష్ తదితరులు పాల్గొన్నారు

## కొత్త డైరెక్టర్ (పర్సనల్, అడ్మినిస్ట్రేషన్ & వెల్ఫేర్)గా గౌతమ్ పొట్రు బాధ్యతలు స్వీకరణ



**భద్రాద్రి కొత్తగూడెం జూన్ 14 /సామాజిక తెలంగాణ**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా( సింగరేణి భవన్, హైదరాబాద్) సింగరేణి సంస్థకు కొత్త డైరెక్టర్ (పర్సనల్, అడ్మినిస్ట్రేషన్ & వెల్ఫేర్)గా గౌతమ్ పొట్రు శనివారం హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో బాధ్యతలు స్వీకరించారు. సంస్థ ఛైర్మన్ అండ్ ఎండీ ఎన్. బలరామ్ సమక్షంలో ఈ బాధ్యతల స్వీకరణ జరిగింది. ఇప్పటివరకు ఈ పోస్టు బాధ్యతలను డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్) కె. వెంకటేశ్వర్లు అదనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎండీ ఎన్. బలరామ్, కొత్తగా బాధ్యతలు స్వీకరించిన గౌతమ్ పొట్రుకు తన శుభాకాంక్షలు తెలియజేశారు.అలాగే, సంస్థ డైరెక్టర్లు ఎల్.వి. సూర్యనారాయణ, కె. వెంకటేశ్వర్లు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూమెంట్) ఎస్. డి. ఎం. సుభాని, మరియు జీఎం (మార్కెటింగ్) ఎన్.వి. రాజశేఖర్ రావు తమ అభినందనలు, శు భాకాంక్షలు తెలియజేశారు.

## తన తోటి మిత్రులపై అభిమానం చాటుకున్న తెలంగాణ రాష్ట్ర వికలాంగుల హక్కుల సాధన సమితి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఓదెల నరేష్



**సామాజిక తెలంగాణ జూన్ 14**
వేములవాడ రాజన్న దర్శనానికి వచ్చిన అగ్రికల్చల్ ఆఫీసర్ తన మిత్రుడు నిఖిల్ వారి కుటుంబ సభ్యులు వేములవాడ రాజన్న దర్శనం అనంతరం నాగిరెడ్డి మండపంలో ఆశీర్వచనం తదనంతరం పార్వతీపురంలో బ్లాక్ 9A రూమ్ లో ఫోటో ఫ్రేమ్ ను బహుమతిగా అందించిన వికలాంగుడు ఓదెల నరేష్ కరీంనగర్ జిల్లా గంగాధర మండలం గర్శకుర్తి గ్రామానికి చెందిన ఓదెల నరేష్ తన మిత్రుడు నిఖిల్ నాకు 2011లో పరిచయమై ఇప్పటికీ ప్రేమాభిమానంతో కలిసి ఉండడం చాలా సంతోషంగా ఉంది అని కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కోరుకున్నాడు వారి కుటుంబం సంపూర్ణ ఆరోగ్యంతో జీవించాలని భగవంతుడు ఎల్లవేళలా సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో కలిగి ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాడు

## కళాభారతిలో నిర్వహించే తెలంగాణ సాంస్కృతిక కళా జాతర పోస్టర్ ఆవిష్కరణ



**మిర్యాలగూడ ప్రతినిధి// జూన్ 14:(సామాజిక తెలంగాణ):-**
మిర్యాలగూడ పట్టణం లోని కళాభారతిలో నిర్వహించే తెలంగాణ సాంస్కృతిక కళాజాతర పోస్టర్ ని శనివారం స్థానిక మిర్యాలగూడలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ నందు స్థానిక నియోజకవర్గం శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర కళాకారులను అన్ని విధాలుగా ఆదుకుంటుందని తెలంగాణ ఉద్యమంలో కళాకారుల పాత్ర మరువలేనిదని అన్నారు. తెలంగాణ కళావేదిక రాష్ట్ర అధ్యక్షులు నకరే కంటి కిరణ్ మాట్లాడుతూ జూన్ ఏదైనా మిర్యాలగూడలోని కళాభారతిలో నిర్వహించే కళా జాతరకు రాష్ట్ర వ్యాప్తంగా కవులు కళాకారులు ఏపూరి సోమన్న, నలగొండ నరసన్న దరువు అంజన్న, అనువోజు వెంకటేశం, మొదలగు కళాకారులు పెద్ద మొత్తంలో హాజరవుతారని తెలంగాణ జానపద కళలను రక్షించుకోవడంలో భాగంగా తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడాలనే ఉద్దేశంతో ఈ కళాజాతర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దారం మల్లేష్ యాదవ్, కందుకూరి సుదర్శన్, ఆదిమల్ల యల్లయ్య, రెమడాలా శ్రీనివాస్, ఎస్. సత్యనారాయణ, నకిరేకంటి వేణు, నల్ల శ్రీనివాస్, కందుల సైదులు, గద్దల నగేష్, యల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## వేరే జిల్లా నుంచి మద్యం తీసుకొచ్చి అమ్ముతున్న ఓ కిరాణా షాపు



**సామాజిక తెలంగాణ జూన్ 14ఇల్లందు**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా..ఇల్లందు మండలంలో సత్యనారాయణపురం ఒకటి ఆ రెండు వార్డుల్లో ఆప్కార్ సిఐ బెల్ట్ షాపులపై తనిఖీలు చేయగా విచ్చలవిడిగా
వేరే జిల్లా నుంచి మందు అమ్ముతుండగా ఇక్కడ కిరాణా దుకాణంలో విక్రయిస్తున్న సమాచారంతో ఎక్సైంజి అధికారులు తనిఖీలు చేయడం జరిగినది. తనిఖీలు భాగంలో 139 బాటిల్ దొరికాయి వాటి విలువ సుమారుగా 22000 ఉండొచ్చని అధికారులు అంచనా వేశారు..

www.samajikatelanganadaily.in APTEL/2011/39851
సామాజిక తెలంగాణ
జాతీయ తెలుగు దినపత్రిక
ఆదివారం 15 జూన్ 2025



# నిజమైన సక్సెస్ అంటే అదే..

## సమంత ఇంట్రెస్టింగ్ కామెంట్స్

టాలీవుడ్ అగ్ర నటి సమంత సక్సెస్ గురించి ఆసక్తికర కామెంట్స్ చేశారు. గతంలో తానకి విజయాలంటే కేవలం సినిమాల విజయాలు, స్టార్‌డమ్ అని భావించేదాన్నని అయితే ఇప్పుడు తన దృష్టిలో స్వేచ్ఛ(Freedom) అనేదే అసలైన సక్సెస్ ఆమె స్పష్టం చేశారు.ఈ విషయంపై ఇటీవల ఒక ఇంటర్వ్యూలో సమంత మాట్లాడుతూ.. విజయానికి నిర్వచనం ఏమిటని అడిగితే నేను వెంటనే స్వేచ్ఛ అని చెబుతాను. నిరంతరం అభివృద్ధి చెందడం, పరిణతి సాధించడం, దేనికీ బందీగా ఉండకపోవడమే నా దృష్టిలో నిజమైన స్వేచ్ఛ. అదే అసలైన విజయం అని సమంత వివరించారు. ప్రస్తుతం తాను చేస్తున్న పనులు తనకు ఎంతో ఉత్సాహాన్నిస్తున్నాయని, వాటిని పూర్తి చేయడం కోసం ప్రతిరోజూ ఎంతో ఆనందంగా నిద్రలేస్తున్నానని ఆమె తెలిపారు. బహుశా నా చుట్టూ ఉన్నవారు గతంతో పోలిస్తే నేను ఇప్పుడు విజయం సాధించలేదని అనుకోవచ్చు. కానీ నా వ్యక్తిగత దృష్టిలో నేను గతం కంటే ప్రస్తుతం ఎక్కువ సక్సెస్‌గా ఉన్నాను అని సమంత తెలిపారు. ప్రస్తుతం రక్త బ్రహ్మాండ్ అనే సినిమాలో నటిస్తున్న సమంత ఇటీవల 'శుభం' అనే చిత్రంతో నిర్మాతగా కూడా మారిన విషయం తెలిసిందే. ఈ సినిమాలో అతిథి పాత్రలో మెరిసిన సమంత, ఇప్పుడు 'మా ఇంటి బంగారం' అనే మరో చిత్రాన్ని నిర్మిస్తున్నారు. త్వరలోనే మరిన్ని వరుస చిత్రాలతో ప్రేక్షకుల ముందుకు వస్తానని ఆమె అభిమానులకు హామీ ఇచ్చారు.



# కన్నప్ప ట్రైలర్ విడుదల ప్రభాస్, విష్ణు అదరగొట్టేశారుగా..!

మంచు ఫ్యామిలీ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న కన్నప్ప చిత్రం జూన్ 27న విడుదల కానుండగా, ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. కలెక్షన్ కింగ్ మంచు మోహన్ బాబు నిర్మిస్తున్న ఈ భారీ ప్రాజెక్ట్‌లో మంచు విష్ణు కథానాయకుడిగా నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ చారిత్రక చిత్రానికి మహాభారతం సీరియల్ ఫేమ్ ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాలో ప్రభాస్ తో పాటు బాలీవుడ్, కోలీవుడ్ అగ్రతారలు కూడా నటిస్తున్న విషయం తెలిసిందే.భారీ బడ్జెట్‌తో రాబోతున్న ఈ సినిమా ట్రైలర్‌ను తాజాగా విడుదల చేశారు.తిన్నడుగా విష్ణు, రుద్ర పాత్రలో ప్రభాస్, శివుడిగా అక్షయ్ కుమార్ నటించారు. ట్రైలర్ ఎంతగానో ఆకట్టుకుంది. ఈ ట్రైలర్ మూవీపై అంచనాలు పెంచింది. అయితే గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదం వలన ఈ వేడుకను వాయిదా వేశారు. అయితే తాజాగా ట్రైలర్‌ను చిత్రబృందం తాజాగా ప్రకటించింది. ఈ ట్రైలర్ ఆకట్టుకుంటుంది.

# ఇంటిమేట్ సీన్స్ చేయడం కష్టంగా అనిపిస్తుంది..

## హీరోయిన్ అనంతిక సనీల్ కుమార్..

మ్యాడ్ సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన కేరళ ముద్దుగుమ్మ అనంతిక సనీల్ కుమార్. మొదటి సినిమాతోనే ఊహించని క్రేజ్ సొంతం చేసుకున్న ఈ వయ్యారి.. ఇప్పుడు 8 వసంతాలు అనే సినిమాతో అడియన్స్ ముందుకు రాబోతుంది. జూన్ 20న ఈ సినిమా విడుదలకాబోతుంది. ఈ క్రమంలోనే తాజాగా ఈ మూవీ ప్రమోషన్లలో పాల్గొంటూ ఆసక్తికర విషయాలు పంచుకుంటుంది.అనంతిక మాట్లాడుతూ.. ఇప్పటివరకు ఇంటిమేట్ సీన్స్ చేయలేదు. అలాంటి సన్నివేశాల్లో నటించడం చాలా కష్టంగా అనిపిస్తుంది. అలా అని అలాంటి పాత్రను చేయను అని చెప్పట్లేదు. కథ డిమాండ్ చేస్తే ఇంటిమేట్ సీన్స్ చేయడానికి నాకు ఇబ్బందిలేదు. అప్పుడు కొంత లిమిటేషన్ ఉంటుందని చెప్పుకొచ్చింది ఈ ముద్దుగుమ్మ.తనకు సినిమాల్లోకి రావాలనే ఆసక్తి లేదని.. చిన్నప్పటి నుంచే డ్యాన్స్, కరాటే నేర్చుకున్నానని తెలిపింది. సినిమాల్లోకి వచ్చేందుకు వీటిని నేర్చుకోలేదని.. కానీ అనుకోకుండానే సినిమాల్లోకి వచ్చినట్లు తెలిపింది. కోవిడ్ టైంలో ఖాళీగా ఉండడంతో ఓ మలయాళీ సినిమాలోకి డ్యాన్సర్ గా వెళ్లడంతో అక్కడ డీఓపీ తనను చూసి హీరోయిన్ గా ట్రై చేయాలని సూచించాడని తెలిపింది.అప్పటి నుంచి సినిమాలకు అడిషన్స్ ఇవ్వడం స్టార్ట్ చేశానని.. మంచి సందేసం ఇచ్చే సినిమాలను చేయాలనుకుంటున్నట్లు తెలిపింది. తన పాత్రకు ప్రాధాన్యత ఉన్న సినిమాలను మాత్రమే ఎంచుకుంటున్నానని.. నటిగా కొనసాగాలని తనకు లేదని.. ప్రస్తుతం లా చేస్తున్నానని.. 40 ఏళ్ల వయసు వచ్చాకా రాజకీయాల్లోకి వెళ్తానని చెప్పుకొచ్చింది.






# శ్రీలీల బర్త్ డే స్పెషల్..

## సర్‌ప్రైజ్ ఇచ్చిన ఉస్తాద్ భగత్ సింగ్ టీం

టాలీవుడ్ టాప్ హీరోయిన్స్‌లో ఒకరిగా ఉన్న శ్రీలీల ప్రేక్షకులకి ఎలాంటి ఎంటర్‌టైన్‌మెంట్ అందిస్తుందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. 'పెళ్లి సందడి' సినిమాతో టాలీవుడ్‌లో అడుగు పెట్టిన ఈ ముద్దుగుమ్మ వరుస సినిమాలతో తెగ రచ్చ చేస్తుంది. గత ఏడాది ఏకంగా సూపర్ స్టార్ మహేష్ బాబుతో కలిసి గుంటూరు కారం సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ధమాకా విజయంతో శ్రీలీలకి చాలా ఆఫర్స్ వచ్చాయి. టాలీవుడ్‌లో ఒకానొక సమయంలో ఏకంగా అర డజను సినిమాలు చేస్తూ బిజీగా ఉంది. ఇప్పటికి కూడా శ్రీలీల చేతిలో ఏకంగా మూడు నాలుగు సినిమాలు ఉన్నాయి.ఇటీవల కోలీవుడ్ నుంచి కూడా ఆఫర్‌ను సొంతం చేసుకుంది.ఈ రోజు శ్రీలీల బర్త్ డే కాగా, ఆమెకి ప్రముఖులు, నెటిజన్స్ బర్త్ డే శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ఈ క్రమంలో ఉస్తాద్ భగత్ సింగ్ చిత్ర బృందం ఓ స్పెషల్ పోస్టర్ ద్వారా బర్త్‌డే విషెస్ తెలియజేసింది. ఈ పోస్టర్‌లో శ్రీలీల చాలా క్యూట్‌గా కనిపిస్తోంది. చేతిలో కాఫీ కప్ పట్టుకుని నిలుచొని సింపుల్ లుక్‌తో అదరగొడుతుంది. శ్రీలీల లుక్ తన అభిమానులని ఎంతగానో ఆకట్టుకుంటుంది. ఇటీవలే పవన్ కళ్యాణ్ ఉస్తాద్ భగత్ సింగ్ సెట్‌లో అడుగుపెట్టగా, ఆయనతో పాటు శ్రీలీల కూడా జాయిన్ అయింది. వీలైనంత త్వరగా ఈ సినిమా షూటింగ్ పూర్తి చేసే ఆలోచనలో మేకర్స్ ఉన్నారు. ప్రస్తుతం శ్రీలీల చాలా బీజీగా ఉంది. ఆమె చేతిలో అరడజను పైగా సినిమాలు ఉన్నాయి. మాస్ మహారాజా రవితేజ హీరోగా నటిస్తున్న 'మాస్ జాతర', అక్కినేని అఖిల్ సరసన 'లెనిన్', తమిళంలో శివ కార్తికేయన్ సరసన 'పరాశక్తి', హిందీలో కార్తీక్ ఆర్యన్‌కు జోడీగా 'ఆషిఖి 3', కిరీటి రెడ్డి హీరోగా తెలుగు, కన్నడ ద్విభాషా చిత్రం 'జూనియర్' చిత్రాల్లో శ్రీలీల నటిస్తోంది. ఇందులో రెండు మూడు సినిమాలు హిట్ అయిన ఇక శ్రీలీలకి తిరుగు లేదు.

# మళ్లీ వాయిదా పడిన 'కుబేర' ట్రైలర్.. కారణం ఇదే!




టాలీవుడ్ దర్శకుడు శేఖర్ కమ్ముల దర్శకత్వంలో తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక చిత్రం కుబేరా. ధనుష్, నాగార్జున, రష్మిక మందాన్న ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రం జూన్ 20న ప్రేక్షకుల ముందుకు రానుంది.అయితే ఈ సినిమా ట్రైలర్‌ను మొదటగా జూన్ 13న విడుదల చేస్తామని చిత్రబృందం ప్రకటించిన విషయం తెలిసిందే. అహ్మదాబాద్ విమాన ప్రమాదం జరగడంతో ట్రైలర్ విడుదల వాయిదా వేసి జూన్ 14న విడుదల చేస్తామని ప్రకటించింది. అయితే తాజాగా జూన్ 14న కూడా ట్రైలర్ విడుదలను వాయిదా వేసినట్లు తెలిపింది. ఈ సినిమా ట్రైలర్‌ను జూన్ 15న జరుగబోతున్న కుబేర గ్రాండ్ ప్రీ-రిలీజ్ ఈవెంట్లో విడుదల చేయబోతున్నట్లు తాజాగా ప్రకటించింది.

Printed published owned by podila Venkata Ramana printed at Kiran printers HN.2-27/p-83/82 published from podila publications HNo.2-27/p-83/82 editor p. Venkataramana rni no APTEL/2011/39851 mobile number no 9133399979/7330899979 email: samajika news 10@gmail.com www. Samajika Telangana daily.in